తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
23-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 264, పేజీలు : 10+4 వెల : 6.50




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేస్తారేమో: ఆజంఖాన్ 5లో

లోక్‌సభ ఎన్నికల్లో పిడిఎదే హవా: అఖిలేష్



## శుభాకాంక్షలు

విజయదశమి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 25వ తేదీ బుధవారం

# ఇక రవాణా పటిష్టం

## నేషనల్ హైవేలను 400 కి.మీ మేర అనుసంధానిస్తూ 25 రహదారులు

### వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టివిటీ

### ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని రవాణా వ్యవస్థలో పూర్తి స్థాయిలో మార్పులు తీసుకుని వసామని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో పారిశ్రామికరణను ప్రోత్సహించే దిశలో ఈ చర్యలను చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణం, నిర్వాహణ, నూతన వంతెనల నిర్మాణాన్ని చేపట్టామ న్నారు. రెండు విడతలుగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టారు. ఆంధ్రరా ష్ట్రంలోని రవాణా వ్యవస్థలో పటిష్టమైన మౌలిక మార్పులు తీసుకుని రావాలని ప్రభుత్వం భావిస్తోంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు,నిరంత పర్యవేక్షణలో అయిదు ప్రధాన పోర్టులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది.రవాణా వ్యవస్థలో మౌలిక మార్పులు తీసుకుని రావడం ద్వారా మంచి ఫలితాలను సాధించడానికి నేషనల్ హైవేలను అనుసంధానిస్తూ 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాద నలను రూపొందించింది. ఇందుకు అనుగుణంగా అత్యధిక హైవేల నిర్మాణానికి సంబంధించి కేంద్రంతో సమన్వయం చేసుకునే దిశలో అడుగులు వేస్తోంది.

ఇందుకు అనుగుణంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారయంత్రాంగంతో చర్చించి కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం కార్యాచరణను చేపట్టింది.రవాణా వ్యవస్థ అన్ని



విధాలుగా మెరుగు పడితే పారిశ్రామికాభివృద్ధి సతర్వం జరుగుతుందని పలు సంద ర్భాల్లో వెల్లడించారు. అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో నిర్దేశిత రహదారుల అభివృద్ధిపై సిఎం జగన్ తరచు ఉన్నతస్థాయి అధికార యంత్రాంగంతో ఇటారక్ట్ అవుతున్నారు. అయిదు ప్రధాన రోడ్ల అభివృద్ధి, 25 వాటికి ≫2



ఆదివారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్ జస్టిస్ నజీర్

# తిరుమలలో గవర్నర్

## వెంకన్న ఆశీస్సులందుకున్న గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల,అక్టోబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం ఉదయం రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం తిరుమలలోని అతిథిగృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ జస్టిస్ నజీర్ దంపతులకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికిచేరుకున్న గవర్నర్ దంపతులు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలోనికిచేరుకుని శ్రీవారినిదర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవిధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు.




ఆదివారం విశాఖలో జరిగిన కార్యక్రమంలో వైవి సుబ్బారెడ్డి

# 26 నుంచి వైఎస్సార్సీ సామాజికన్యాయ బస్సుయాత్ర

ఇచ్ఛాపురంలో ప్రారంభం

నవంబర్ 9న అనకాపల్లిలో ముగింపు

నాలుగున్నరేళ్ల జగన్ సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తాం

ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం అక్టోబరు 22, ప్రభాతవార్త:** గడచిన నాలుగున్నర సంవత్సరాలలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనను రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు ఈనెల 26వ తేదీ నుంచి సామాజిక న్యాయ బస్సు యాత్రను ప్రారంభించను న్నట్లు వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక ఒక హోటల్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్స రాలలో సామాజిక న్యాయం అంటే ఏమిటో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు చేసి చూపించారని అన్నారు. గత ప్రభుత్వాలు పేద ≫6

# పెంచిన డిఏ నవంబర్ నుంచి అమలు

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిడ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 2022 జూలై1 నుంచి 3.64 శాతం డిఎను వర్తింప చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు ప్రభుత్వశాఖలో ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీక రిస్తామని వెల్లడించారు. వీటిని చట్టబద్ధం చేస్తూ జీవోలను విడుదల చేసామన్నారు. నవంబరు1 నుంచి ప్రభుత్వం ఉద్యో గులకు దసరా పండుగ కానుక విడుదల చేసిన డీఏ 3.64 శాతం జీతంలోకి తీసుకుని వస్తారు.ఈ జీవోను ఉద్యోగులకు వారి బేసిక్‌పేలో 22.75శాతం నుంచి 26.39 శాతానికి పెంచిన కరువు భత్యాన్ని 2022 జూలై1 నుంచి అమలుల్లోకి తీసుకుని వచ్చారు. ఇందుకు సంబంధించిన బకాయిలను మూడు విడ తలుగా జీపీఎఫ్ ఖాతాలో జమచేస్తారు. ఇందుకు సంబంధించి సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్య దర్శి ప్రసాద్ ఉత్తర్వులు ఇప్పటికే జారీ చేసారు.పెరిగిన కరువు భత్యం నవంబరు 2023నుంచి అమలులోకి వస్తుంది. పెరిగిన డిఎను నగదు రూపంలో డిసెంబరు జీతంతో అందు కుంటారు,ఈ విషయాన్ని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. 2022 జూలై1 నుంచి ఈ ఏడాది అక్టోబరు31 ≫2

# నేను జైలులో లేను.. ప్రజల హృదయాల్లో ఉన్నా



### తెలుగు ప్రజలకు జైలునుంచి చంద్రబాబు బహిరంగ లేఖ

### ప్రజల నుంచి నన్ను ఒక్క క్షణం కూడా ఎవ్వరూ దూరం చేయలేరు

### ఆలస్యమైనా న్యాయం గెలుస్తుంది.. నేను త్వరలో బయటకొస్తాను

### ప్రజల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాను

### అందరికీ దసరా శుభాకాంక్షలు: చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు22, ప్రభాతవార్త :** ఓటమి భయంతో జైలు గోడలమధ్య బంధించి ప్రజలకి నన్ను దూరం చేశామనుకుంటున్నారు. నేను ప్రస్తుతం ప్రజల మధ్యలో లేకపోవచ్చు. అభివృద్ధి రూపంలో ప్రతీ చోటా కనిపిస్తాను. సంక్షేమం పేరు వినిపించినా ప్రతీసారి నాపేరే తలుస్తారు. ప్రజల్నించి ఒక్కరోజు కాదు, ఒక్క క్షణం కూడా నన్ను దూరం చేయలేరు. నేను జైలులో లేను, ప్రజల హృదయాల్లో ఉన్నాను అంటూ తనకు ప్రజలతో ముడిపడిన అనుబంధాన్ని టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి తెలుగు ప్రజలకు విడుదల చేసిన లేఖలో వివరించారు. ములాఖత్‌లో భాగంగా తనను కలిసిన కుటుంబ సభ్యులకు తెలుగు ప్రజ లను ఉద్దేశించి తాను రాసిన లేఖని అందజేశారు.

**రాసిన బహిరంగ లేఖ....**
నా ప్రియాతి ప్రియమైన తెలుగు ప్రజలందరికీ నమస్కారాలు. నేను జైలులో లేను. మీ అందరి గుండెల్లో ఉన్నాను. ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ప్రజా చైతన్యంలో ఉన్నాను. విధ్వంస పాలనని అంతం చేయాలనే మీ సంకల్పంలో ఉన్నాను. ప్రజలే నాకుటుంబం. జైలు గోడల మధ్య కూర్చుని ఆలోచిస్తూఉంటే 45 ఏళ్ల ప్రజా ≫2

# భారత్‌లోకి 70 మంది ఉగ్రవాదులు? 5లో

# మరో 83 మంది డి. కలెక్టర్లు బదిలీ

**రాజంపేట అర్బన్, 22 ప్రభాతవార్త :** 3 రోజుల క్రితం రాష్ట్రంలో 60 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం మరో 83 మందిని మరలా బదిలీ చేస్తూ ఆదివారం జిఒఆర్‌టి 2072 ఉత్తర్వులు జారీ చేసింది. మన్యం జిల్లా పాలకొండ ఆర్‌డిఒగా ఎం.లావణ్య, నందిగామ ఆర్‌డిఒగా శ్రీసాయిబాబు, గుంతకల్ ఆర్‌డిఒగా వాకా శ్రీనివాసులరెడ్డి, నందాల ఆర్‌డిఒగా వి.మల్లి కార్జునరెడ్డిలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీకాకుళం సిఇఒగా ఎం.అప్పారావు, ఏలూరు సిఇఒగా ఎన్‌వివి సత్యనారాయణను నియమించారు. చిత్తూరు డిఆర్‌ఒగా శ్రీనివాసరావును, అల్లూరి సీతారామరాజు జిల్లా డిఆర్‌ఒగా కె.భవాని లను నియమించారు.

నెల్లూరు డిఆర్‌ఒగా ఎస్.లవన్నను నియమించారు. కడప ఎపిఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఎ.పద్మజను నియమించారు. అదేవిధంగా చిత్తూరు డ్వామా పిడిగా ఎన్.రాజశేఖర్, గుంటూరు పిడిగా బి.పెంచలప్రభాకర్, గుంటూరు మెప్మా పిడిగా కె.వెంకటేశ్వర్లు, పశ్చిమగోదావరి జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా డిఎస్ సునీతలను నియమించారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు

# డైట్ ఛార్జీలు హెచ్చింపు

### విలేజ్ క్లినిక్‌లలో 12 రకాల వ్యాధి నిర్ధారణ కిట్లు

### అందుబాటులో 67 రకాల మందులు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు22.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉండి చికిత్స పొందుతున్న రోగులకు ఆహారఖర్చు(డైట్ చార్జీ)లు పెంచుతున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ పరధిలోని రోగులకు అందిస్తున్నట్లే వారికి డైట్ చార్జీలు పెంచి ఇస్తామని తెలిపారు.ప్రస్తుతమిస్తున్న ఆహార ఖర్చుకు తోడు మరో రూ.100 అదనంగా ఇస్తామన్నారు.విలేజీ క్లినిక్‌ల్లో 12రకాల వ్యాధినిర్ధారణ కిట్లు, 67రకాల మందులు అందుబాటులో ఉంచుతామన్నారు. అంతేకాకుండా ఇప్పటికే ప్రతి విలేజీ క్లినిక్ పరిధిలో కోవిడ్ వ్యాధి నిర్ధారణ కిట్ అందుబాటులో ఉంటుందన్నారు.వ్యాధి నియంత్రణ మందులుంటాయన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ అనుబంధ సేవల కింద ఏడాదికి రూ.2500 కోట్లు వ్యయం చేస్తుందన్నారు.ఆరోగ్య ఆసరాకు రూ.300 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు.108.104 అత్యవసర వైదసేవల సంచార వాహనాలకు రూ.400కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.270కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు. సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు.

ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామ న్నారు.సహజ ప్రసవమైనా,సిజెరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/ అర్బన్ క్లినిక్ ప్రతిఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయ ≫6

# పాలస్తీనాకు భారత్ మానవతా సాయం

### 6.5 టన్నుల సామాగ్రితో బయలుదేరిన విమానం 5లో





పాలస్తినా బాధితులకు సహాయం కోసం ఆదివారం ఢిల్లీనుంచి సరకుతో బయలుదేరుతున్న విమానం

# నవంబర్ నుంచి అమలు

వరకు ఉన్న బకాయిలను మూడు దఫాలుగా జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌లో జమచేయనున్నట్లు తెలిపారు. సిపిఎస్ ఉద్యోగులకు బకాయిల్లో 10శాతం ప్రాన్ అకౌంట్‌లో జమచేస్తారు. మిగిలిన 90శాతం మూడు దఫాలుగా అందజేస్తారు.వచ్చే ఆర్థికసంవత్సరం ఏప్రిల్,జూలై,అక్టోబరు నెలల్లో ఈ బకాయిలను జమచేస్తారు. జిల్లా,మండలపరిషత్తులు,గ్రామ పంచాయతీలు,పుర,నగరపాలకసంస్థలు ఏఎంసీలు,జిల్లా గ్రంథాలయ సమి తిలు, రివైజ్డ్ పేస్కేల్ 2022 కింద రెగ్యులర్‌గా జీతాలు అందుకుంటున్న వారు,ఎయిడెడ్ పాలిటెక్నిక్ కాలేజీలతో పాటు అన్ని ఎయిడెడ్ విద్యాసంస్థల్లోని బోధన,బోధనేతర సిబ్బంది ,విశ్వవిద్యాల యాల్లో పనిచేసే అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి ఈ డీఏ పెంపు వర్తిస్తుంది.ఈ మేరకు ట్రెజరీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయంగా సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి రాష్ట్ర విభజన జరిగిన 2జూన్2104కు ముందు వివిధ ప్రభుత్వశాఖల్లో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులను ఆయా శాఖల్లో ఖాళీలుగా భర్తీ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వ శాఖల్లో నియామకాలకే ఇది వర్తిస్తుందని వివిధ పథకాలు,ప్రాజెక్టులు కింద పనిచేసేవారికి ఇది వర్తించదని స్పష్టం చేసారు.ఆయా శాఖాధిపతుల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగులను గుర్తిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆదే శించింది.ఈ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుస్తూ డీఏతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరిస్తూ ఉత్తర్వు జారీ చేసింది.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ సీఎం జగన్ పాదయాత్రలో చేసిన వాగ్దానం,ఆయన ఇటీవల ఈ వాగ్దానాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నట్లు వెల్లడించారు.అయితే ఉద్యోగుల జీవో వర్తింపు పరిధిని 2014 జూన్ ముందువారికి పెంచాలంటూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంకోరింది. ఉద్యోగసంఘాల విజ్ఞప్తిమేరకు ప్రభుత్వం స్పందించి నిర్ణయం తీసుకో వడం సంతోషమని ప్రభుత్వ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు కాకర్ల వెంట్రామిరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



ఆదివారం 'మహా అష్టమి' సందర్భంగా పాట్నాలోని దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన బీహార్ సిఎం నితీష్ కుమార్

# ఇక రవాణా పటిష్టం

అనుసంధాన రహదారులకు సంబంధించి సమాచారాన్ని అనుసరించి ఈ సందర్భంలో ఆయన ఆయా అధికారులు మార్గదర్శనం చేస్తూ ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుందన్నారు.విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుందన్నారు.దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమగుతుందన్నారు.విజయవాడ బెంజిసర్కిల్ వద్ద పశ్చిమవైపుకు మూడు లైన్ల ఫ్లైవోవరుకు సంబంధిం చిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు.ఈ దారిలో ట్రాఫిక్‌ను నియంత్రించే క్రమంలో భాగంగానే ఎన్‌హెచ్-5,ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలిదశలో నిర్మించాల్సి వుంద న్నారు. ఇందుకు కేంద్రం అనుమతి లభించిందన్నారు.వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంద న్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు.వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ కీలకమైన బెంగుళూరు-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌హైవేతో సహా రూ.7500కోట్లు విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారన్నారు. రాష్ట్రంలో జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి అధికారులు నిత్యం కేంద్రఉపరితల రవాణాశాఖతోను,జాతీయ రహదారుల అభివృద్ధిసంస్థలతోను అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.పోర్టుల అభివృద్ధి,రహదారుల అభివృద్ధి,పారిశ్రామికరణ దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యచరణ నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి,నిధుల విడుదల తదితరంశాలు విషయంలో అధికారులు సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.గత ప్రభుత్వ హయంలో రా ష్ట్రంలో రహదారుల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు.తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకారంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుందన్నారు.2013-14లో రోజుకు 12కిలోమీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టిపిటి (టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టిఓటి ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్లకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు. వీటిల్లో మన రా ష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారులు ఉన్నాయన్నారు.గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులనున్నాయన్నారు.ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు.రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందన్నారు.రాష్ట్రంలో రూ.15,592కోట్లు విలువైన రహదారుల ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు.1411 కిలో మీటర్లుకు సంబంధించి ఈ రోడ్డు ప్రాజెక్టులను ఇటీవల కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో కలిసి జాతికి అంకితమిచ్చామన్నారు.గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిందని వివరించావిశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు,రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి,నూతనంగా అనుంసంధాన రోడ్ల నిర్మాణం తదితరంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు,-అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసం ధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు,.తూర్పు గోదావరి,విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె-పీలేరు-తిరుపతి, అనంత పురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదన లపై కేంద్రం సుముఖతను వ్యక్తంచేసింది.ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు.అనంతపురంలో రహదారి విస్తరణ,ఎన్‌హెచ్-42కు అనుసంధానం,పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు.అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపి నట్లు వివరించారు,ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు.ఇందుకు అవసరమైన నిధులు,ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు. ఎన్‌హెచ్-67లో భాగంగా కావలి,ఉదయగిరి,సీతారామపురం మధ్యఉన్న రెండు వరుసల రహదారిని అభివృద్ధి చేయాల్సి వుంద న్నారు. ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆమేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు,కడప, ప్రకాశం,చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు.రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్టం నుంచి పంపామన్నారు.వీటికి అనుమతి లభిస్తే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు.

# ప్రజల హృదయాల్లో ఉన్నా

జీవితం నా కళ్ల ముందు కదలాడుతోంది. నా రాజకీయ ప్రస్థానమంతా తెలుగు ప్రజల అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా సాగింది. దీనికి ఆ దేవుడితో పాటు మీరే సాక్ష్యం. ఓటమి భయంతో నన్ను జైలు గోడల మధ్య బంధించి ప్రజలకి దూరం చేశామనుకుంటున్నారు. నేను మీ మధ్య తిరుగుతూ ఉండకపోవచ్చు. కానీ అభివృద్ధి రూపంలో ప్రతీ చోటా కనిపిస్తూనే ఉంటాను. సంక్షేమం పేరు వినిపించిన ప్రతీసారి నేను గుర్తుకొస్తూనే ఉంటాను. ప్రజల్నించి ఒక్కరోజు కాదు కదా ! ఒక్క క్షణం కూడా నన్ను దూరం చేయలేరు. కుట్రలతో నాపై అవినీతి ముద్ర వేయాలని ప్రయత్నించారు కానీ.. నేను నమ్మిన విలువలు, విశ్వసనీయతని ఎన్నడూ చెరిపేయలేరు. ఈ చీకట్లు తాత్కాలికమే. సత్యం అనే సూర్యుడి ముందు కారు మబ్బులు వీడిపో తాయి. సంకెళ్లు నా సంకల్పాన్ని బంధించలేవు. జైలు గోడలు నా ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీయలేవు. జైలు ఊచలు నన్ను ప్రజల్నించి దూరం చేయలేవు. నేను తప్పుచేయను, చేయనివ్వను. ఈ దసరాకి పూర్తి స్థాయి మ్యానిఫెస్టో విడుదల చేసా్తనని రాజమహేంద్రవరం మహానాడులో ప్రకటించాను. అదే రాజమహేంద్రవరం జైలులో నన్ను ఖైదు చేశారు. త్వరలో బయటకొచ్చి పూర్తి_స్థాయి మ్యానిఫెస్టో విడుదల చేస్తాను. నా ప్రజల కోసం, వారి పిల్లల భవిష్యత్తు కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాను. ఎప్పుడూ బయటకు రాని స్వర్గీయ నందమూరి తారకరామారావు బిడ్డ, నాభార్య భువనేశ్వరిని నేను అందుబాటులోలేని ఈ కష్ట కాలంలో ప్రజల్లోకి వెళ్లి వారితరుపున పోరాడాలని నేనుకోరాను. ఆమె అంగీకరించింది. నా అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతిచెందిన వారి కుటుంబాలని పరామర్శించి, అరాచక పాలనను ఎండగట్టడానికి ' నిజం గెలవాలి' అంటూ మీ ముందుకు వస్తోంది. జనమే నా బలం, జనమే నా ధైర్యం. దేశ విదేశాల్లో నా కోసం రోడ్డెక్కిన ప్రజలు వివిధ రూపాల్లో మద్దతు తెలుపుతున్నారు. నా క్షేమం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మీరు చేసిన ప్రార్థనలు ఫలిస్తాయి. న్యాయం ఆలస్యం అవ్వొచ్చునేమో కానీ, అంతిమంగా గెలిచేది మాత్రం న్యాయమే. మీ అభిమానం, ఆశీస్సులతో త్వరలోనే బయటికి వస్తాను. అంతవరకూ నియంత పాలనపై శాంతియుత పోరాటం కొనసాగించండి. చెడు గెలిచినా నిలువదు, మంచి తాత్కాలికంగా ఓడినట్లు కనిపించినా కాల పరీక్షలో గెలిచి తీరుతుంది. త్వరలోనే చెడుపై మంచి విజయం సాధిస్తుంది. అందరికీ విజయదశమి శుభాకాంక్షలతో మీ చంద్రబాబు నాయుడు స్నేహాబ్లాక్, రాజమహేంద్రవరం జైలు నుంచి.

# నేపాల్‌లోని కత్మాండులో భూకంపం

**కత్మాండు, అక్టోబరు 22:** నేపాల్‌లో ఆదివారం ఉదయం భూకంపం సంభవించింది. ఈ ప్రభావం ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతంలోనూ కనిపించి కొద్దిపాటి ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 6.1గా నమోదనట్లు అధికారులు తెలిపారు. ధాడింగ్ జిల్లా జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం తెలిపిన వివరాల మేరకు.. ఉదయం 7.39 గంటలకు ప్రకంపనలు మొదలయ్యాయి. బాగ్‌మతి, గండకి ప్రావిన్సుల్లోని ఇతర జిల్లాల్లోనూ కుదుపులు వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టం వివ రాలు తెలియరాలేదు. ఈ భూకంపం ప్రభావం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోనూ స్వల్ప ప్రకంపనలు వచ్చాయి.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:22/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 316984
2nd Prize Rs.7000/- 60750
3rd Prize Rs.3500/-
07066 13748 37005 37344 42143
59410 82986 84478 90823 96634
4th Prize Rs.200/-
1994 2554 2771 4043 4079 6589 6718
7402 8785 9136
5th Prize Rs.100/-
0827 1315 4467 4806 5555 5799 6506
8647 8702 9462
6th Prize Rs.50/-
0061 2130 3424 4738 6117 7671 9227
0064 2148 3492 5032 6151 7835 9233
0132 2163 3532 5049 6358 7935 9278
0171 2199 3598 5064 6646 8001 9298
0347 2381 3607 5435 6656 8203 9415
0438 2418 3847 5494 6730 8230 9551
0615 2443 3848 5571 6812 8345 9570
0770 2465 3873 5636 6891 8379 9605
0966 2476 4022 5777 7024 8645 9676
1053 2711 4165 5803 7098 8716 9836
1122 2754 4265 5870 7200 8969
1224 2894 4344 5871 7459 8985
1409 3204 4514 6009 7513 9057
1812 3216 4585 6061 7574 9103
2041 3375 4594 6093 7643 9185

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 958872
2nd Prize Rs.7000/- 80324
3rd Prize Rs.3500/-
00136 07688 16082 25615 53181
66134 70670 71740 94314 96646
4th Prize Rs.200/-
2397 3097 3407 4208 4643 4685 4996
6077 9174 9202
5th Prize Rs.100/-
0787 1448 1737 3269 5098 5248 5882
7231 8962 9647
6th Prize Rs.50/-
0120 1720 2954 3922 6152 7369 8839
0340 1736 3129 4035 6171 7563 9272
0359 1828 3183 4225 6235 7721 9417
0454 2161 3197 4359 6241 7868 9476
0608 2213 3372 4512 6408 7872 9536
0700 2370 3381 4577 6409 8005 9582
0929 2548 3478 4737 6467 8023 9638
1040 2592 3558 4752 6539 8061 9881
1071 2595 3583 4777 6607 8131 9929
1195 2603 3588 5011 6618 8194 9976
1239 2685 3590 5377 6721 8397
1269 2703 3599 5574 6792 8450
1627 2747 3681 5838 6865 8536
1633 2776 3794 6091 6979 8653
1636 2782 3866 6140 7252 8745

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:22/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 861790
2nd Prize Rs.7000/- 70684
3rd Prize Rs.3500/-
12579 18588 31854 50399 57239
64925 79292 88696 90405 99492
4th Prize Rs.200/-
0144 0590 2401 3297 5629 5992 7985
9016 9431 9816
5th Prize Rs.100/-
0065 0255 0292 0612 0988 2769 5477
6789 8633 8910
6th Prize Rs.50/-
0137 1527 3574 4768 5728 7166 9340
0150 1705 3592 4788 6067 7331 9531
0202 1949 3722 4830 6254 7435 9544
0342 1951 3847 4834 6264 7466 9607
0511 1964 3965 4838 6309 7491 9630
0548 2289 4062 4861 6368 7525 9693
0737 2595 4132 4898 6472 7619 9784
0772 2783 4169 4919 6503 7661 9795
0874 3211 4331 4950 6514 7737 9879
1169 3249 4420 5111 6523 8002 9957
1195 3250 4570 5202 6561 8393
1356 3285 4658 5269 6617 8459
1375 3310 4666 5564 6842 8744
1477 3456 4707 5669 7061 8781
1505 3505 4752 5710 7151 9211

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 687466
2nd Prize Rs.7000/- 15865
3rd Prize Rs.3500/-
08976 09969 14960 15342 27677
40554 41595 88491 89921 98141
4th Prize Rs.200/-
1961 3748 4986 5433 5846 6410 7376
7395 7663 8638
5th Prize Rs.100/-
0308 1223 2268 2634 3239 4192 5731
6100 8669 9915
6th Prize Rs.50/-
0012 1676 3122 4644 6303 7945 9140
0035 1854 3220 4726 6364 8046 9174
0221 1944 3303 4750 6392 8049 9233
0240 2189 3330 4826 6426 8060 9237
0292 2231 3447 5058 6573 8252 9456
0304 2236 3486 5115 6618 8344 9550
0446 2337 3563 5404 6706 8376 9741
0591 2491 3631 5419 7056 8436 9806
0705 2537 3730 5471 7059 8511 9929
0792 2539 3744 5519 7100 8567 9952
0940 2552 4040 5523 7267 8686
0962 2556 4373 5631 7391 8739
1179 2804 4385 5835 7518 8899
1205 2875 4535 6077 7555 9109
1247 3102 4637 6247 7907 9130

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:22/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 543100
2nd Prize Rs.7000/- 11209
3rd Prize Rs.3500/-
14389 15049 18540 31973 37137
58471 60426 66986 83201 98870
4th Prize Rs.200/-
1647 2148 2347 3746 3966 5519 5885
6742 8915 9135
5th Prize Rs.100/-
0006 1023 1076 1481 2321 3418 7508
8008 8379 8879
6th Prize Rs.50/-
0013 1524 3295 4355 5852 7235 8949
0021 1624 3476 4504 5919 7340 9104
0152 1628 3532 4509 5972 7352 9206
0356 1724 3563 4589 6063 7559 9282
0517 1765 3754 4668 6252 7770 9296
0696 1820 3772 4893 6262 7818 9357
0741 1906 3780 4936 6314 7821 9468
0813 2263 3916 5082 6498 7862 9678
0910 2350 3963 5136 6541 7868 9835
0974 2547 4023 5197 6724 8062 9916
1003 2596 4036 5206 6919 8139
1082 2662 4090 5575 6983 8199
1100 2800 4140 5614 7024 8297
1342 2949 4199 5617 7103 8460
1482 3290 4309 5712 7147 8791

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 193229
2nd Prize Rs.7000/- 36666
3rd Prize Rs.3500/-
06157 31535 42781 52005 55509
66693 72906 76277 86425 97483
4th Prize Rs.200/-
0306 0721 1165 1378 4254 6222 6225
7616 8066 8441
5th Prize Rs.100/-
1109 1514 2242 2538 4262 5237 5982
6124 6435 7627
6th Prize Rs.50/-
0021 1466 2761 5059 6862 7968 9269
0092 1643 2767 5195 6934 7974 9313
0258 1787 3150 5224 6987 8503 9321
0310 1828 3312 5390 6991 8586 9322
0321 1913 3323 5778 7062 8599 9354
0374 1966 3344 5884 7084 8612 9787
0483 2131 3430 5953 7109 8774 9882
0695 2160 3629 5972 7287 8868 9905
0866 2270 3829 6101 7349 8882 9907
1079 2356 4224 6244 7402 8892 9927
1081 2494 4278 6372 7675 8977
1177 2515 4415 6378 7686 8997
1239 2585 4734 6488 7764 9164
1251 2594 4853 6582 7841 9209
1347 2654 4971 6638 7935 9249

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:22/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 631420
2nd Prize Rs.7000/- 01877
3rd Prize Rs.3500/-
13854 22292 34251 40893 46363
48445 48536 51521 90239 96633
4th Prize Rs.200/-
1083 4713 4758 6114 8054 8478 8861
9517 9732 9810
5th Prize Rs.100/-
0495 1044 2097 3282 5892 6121 6684
8073 9182 9239
6th Prize Rs.50/-
0063 1907 2951 5380 6351 7668 9094
0072 1965 3256 5556 6447 7737 9171
0097 2036 3270 5566 6514 7854 9173
0298 2060 3302 5748 6761 7959 9330
0452 2370 3412 5787 7128 7988 9760
0474 2432 3456 5791 7236 8015 9785
0580 2509 3476 5814 7275 8057 9819
0587 2579 3770 5895 7303 8561 9820
0985 2583 3782 5929 7436 8578 9839
1123 2678 3806 6006 7460 8607 9941
1257 2702 4684 6072 7477 8693
1527 2707 4996 6165 7509 8736
1724 2754 5152 6273 7563 8765
1733 2781 5243 6303 7572 8927
1850 2930 5362 6313 7610 9041

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 782641
2nd Prize Rs.7000/- 81752
3rd Prize Rs.3500/-
08821 12619 22757 23111 33110
33669 34429 40160 59276 98915
4th Prize Rs.200/-
0693 0972 1219 1355 1364 4369 6660
7544 7894 9243
5th Prize Rs.100/-
0922 1005 1226 3197 3731 4082 4509
6185 7412 7632
6th Prize Rs.50/-
0095 2017 3894 5069 6531 7396 8998
0103 2183 3923 5077 6583 7492 9171
0133 2289 3951 5079 6616 7552 9268
0324 2386 3979 5180 6759 7581 9383
0363 2684 4003 5413 6768 7604 9471
0528 2991 4032 5434 6842 7679 9505
0700 3151 4037 5622 6882 7877 9583
0709 3258 4078 5796 6958 7907 9685
1141 3368 4085 5913 7007 8151 9846
1179 3375 4104 5973 7017 8254 9851
1269 3559 4330 6142 7192 8313
1360 3576 4523 6333 7199 8332
1464 3775 4555 6339 7214 8341
1895 3803 4660 6362 7340 8634
1906 3869 4948 6516 7348 8903

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:22/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 335146
2nd Prize Rs.7000/- 85928
3rd Prize Rs.3500/-
11361 11503 29963 31862 32532
47449 56046 57485 61750 72166
4th Prize Rs.200/-
0075 0555 2417 2643 3048 4610 4815
5775 6622 9845
5th Prize Rs.100/-
0419 1560 2079 2120 3425 7633 8165
8716 8850 9319
6th Prize Rs.50/-
0174 1749 3042 4795 5767 7746 8830
0198 1780 3235 4846 5848 7805 8910
0238 1790 3324 4911 5984 7858 8938
0260 1903 3643 4972 6018 7900 8992
0721 1927 3699 4980 6220 8093 9110
0768 1932 3888 5001 6369 8168 9415
0896 2113 3972 5081 6894 8215 9474
0947 2122 4074 5121 6901 8250 9578
1005 2186 4304 5133 7138 8315 9584
1189 2318 4457 5141 7139 8425 9895
1375 2372 4467 5536 7222 8460
1384 2633 4562 5539 7504 8480
1483 2704 4631 5584 7609 8493
1657 2894 4709 5628 7620 8499
1716 2958 4743 5671 7692 8641

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 236902
2nd Prize Rs.7000/- 64601
3rd Prize Rs.3500/-
13598 13767 18583 24079 62338
80095 90734 91200 92791 99177
4th Prize Rs.200/-
0827 1701 1705 2342 3392 3871 5462
7860 9435 9854
5th Prize Rs.100/-
0798 1409 1714 2334 2381 3076 3975
4088 8433 9115
6th Prize Rs.50/-
0039 1295 2402 3592 5513 6836 8458
0075 1389 2481 3688 5584 7100 8474
0275 1446 2538 3920 5619 7202 8660
0304 1472 2655 3960 5771 7232 8830
0329 1481 2834 3984 5787 7244 8983
0467 1618 2961 4245 5799 7275 9623
0563 1649 3008 4347 5832 7361 9758
0647 1696 3009 4480 5983 7377 9834
0771 1721 3021 4741 5986 7650 9851
0814 1723 3109 4773 6094 7931 9970
0854 1727 3309 4793 6140 8022
1013 1738 3312 4843 6316 8084
1140 1809 3323 4980 6350 8103
1184 1844 3361 5214 6668 8155
1270 2087 3579 5317 6801 8228

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:22/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 859148
2nd Prize Rs.7000/- 94536
3rd Prize Rs.3500/-
15813 26247 26948 37826 48234
59319 61218 61742 72653 94965
4th Prize Rs.200/-
0111 0189 5009 5092 7066 8170 8229
8906 9470 9931
5th Prize Rs.100/-
0063 1021 2107 2394 2424 7305 8211
8435 9204 9796
6th Prize Rs.50/-
0275 2418 4018 5517 6442 7813 8977
0422 3020 4123 5542 6499 7945 9228
0543 3171 4158 5575 6636 7955 9371
0811 3173 4236 5621 6666 7960 9438
1013 3264 4451 5719 6738 8071 9579
1026 3298 4618 5806 7128 8127 9640
1108 3359 4708 5920 7157 8226 9648
1181 3410 4737 5930 7184 8410 9689
1333 3424 4775 6017 7208 8508 9745
1375 3669 4969 6025 7219 8565 9764
1427 3858 5047 6110 7255 8613
1496 3862 5124 6162 7415 8746
1589 3869 5156 6176 7417 8759
1874 3930 5180 6220 7482 8818
2293 3964 5295 6316 7648 8886

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 647238
2nd Prize Rs.7000/- 69356
3rd Prize Rs.3500/-
14325 25222 25796 36638 47593
58690 71450 82159 82986 93283
4th Prize Rs.200/-
0470 0901 4178 4530 4869 6168 6838
8423 9160 9253
5th Prize Rs.100/-
0276 0786 0844 3789 5115 5749 5890
6164 7206 9379
6th Prize Rs.50/-
0055 1412 2334 3571 5276 6945 8463
0197 1416 2344 3617 5285 6974 8577
0210 1431 2542 3618 5398 7034 8666
0299 1557 2591 3725 5502 7093 8728
0327 1605 2666 3964 5658 7100 8772
0350 1667 3006 4128 5663 7104 8951
0656 1704 3159 4143 5798 7379 9367
0812 1729 3193 4282 5864 7446 9434
0864 1912 3297 4580 5929 7860 9592
0865 1916 3311 4696 6060 7915 9993
0965 1962 3313 4771 6200 7971
1001 2090 3337 4779 6221 7981
1202 2119 3390 4797 6492 7995
1206 2237 3502 5223 6581 8107
1277 2287 3561 5271 6737 8386



# సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబు సాధించబోయే విజయం -నారా లోకేష్

**అమరావతి, అక్టోబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశం చేస్తోంది రావణాసురదహనం.. మనం చేద్దాం జనాసుర దహనం..అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం సాయంత్రం ప్రకటన చేశారు.. అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినదిద్దామన్నారు.. అక్టోబర్ 23 విజయదశమి పర్వదినం సందర్భంగా రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల మధ్యలో వీధుల్లోకి వచ్చి, సైకో పోవాలి .. అని రాసి ఉన్న పాత్రలను దహనం చేయండని అన్నారు.

ఆ వీడియో, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయండని పిలుపు నిచ్చారు.. సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబు సాధించబోయే విజయంగా ఈ దసరా పండగను ఆనందంగా జరుపు కుందామని పేర్కొన్నారు.

### భారతీయులందరికీ
# విజయదశమి శుభాకాంక్షలు
### జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దుర్గాం దేవీమ్ శరణమహం ప్రపద్యే.. అని పఠిస్తూ ఆది పరాశక్తిని పూజిస్తున్న శరన్నవరాత్రులు విజయ దశమిలోకి ప్రవేశిస్తున్న శుభ తరుణాన తెలుగు ప్రజలందరికీ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.నవరాత్రులు ప్రవేశించిన రోజు నుంచి ఇప్పటివరకు అటు తెలం గాణ, ఇటు ఎపి రాష్ట్రాలు భక్తిప్రపత్తులతో ఓల లాడుతున్నాయని.. నవదుర్గలకు ప్రణామంగా నవ బతుకమ్మల వేడుకలతో తెలంగాణ రాష్ట్రమంతా పూల పరిమళాలువ్యాపించడం సంతోషాన్ని కలిగిం చిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అంతటా గౌరీదేవీ పూజలు అంగరంగ వైభవంగా సాగుతున్నా యన్నారు. ఎపి రాష్ట్రానికి శోభనిచ్చే అమ్మవారి అలంకారాలు ఆదిశక్తి ఆలయాలకు కొత్త కళను తెచ్చాయన్నారు.ఈ విజయ దశమి పర్వదినాన తన పక్షాన, జనసేన శ్రేణుల పక్షాన భారతీయులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు పవన్ కళ్యాణ్ ప్రకటనలో స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 24-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
దశమి మ.3.14, ధనిష్ఠ మ.3.27,
వ.రా.10.04-11.32,
దు.ఉ.8.22-9.09,
2) రా.10.37-11.27
శుభసమయం ఉ.7.30-8.00, చిత్త కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**వృషభం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కొత్త మిత్రులు పరిచయమై సహాయసహకారాలు అందుకుంటారు. వస్తులాభం.

**సింహం :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానంనాకు ఉద్యోగయోగాలు.

**కన్య :** బంధువులతో ఎదురైన వివాదాలు పరష్కరించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**తుల :** ఆస్తి వివాదాలు తీర లబ్ధి పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృశ్చికం :** కళా, రాజకీయ రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. స్వల్ప దనలాభం.

**ధనుస్సు :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలుగుతుంది. వాహన యోగం.

**మకరం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం :** ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**మీనం :** వ్యక్తిగత సమస్యలు ఎదురై చికాకుపెట్టిన అధిగమిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 23-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
నవమి సా.5.45, శ్రవణం సా.5.14,
వ.రా.8.56-10.25,
దు.మ.12.15-1.01, 2) మ.2.34-3.21
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులు చకచకా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వస్తు లాభాలు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మిథునం :** బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాత బాకీలు వసూలు అవుతాయి.

**కన్య :** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు. ఇంటాబయటా అనుకూలంగా వుండును.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**వృశ్చికం :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి. వాహన యోగం.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు

**మకరం :** కొత్త ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో ఆదరణ పొందుతారు. వస్తులాభం.

**కుంభం :** చిరకాల మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** స్థిరాస్తి వివాదాలు చికాకు కలిగిస్తాయి. నూతన రుణాలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిద్ధిధాత్రి అలంకరణలో అమ్మవారు



సిద్ధిదాత్రి దేవిగా బొమ్మలకొలువులో జ్ఞానప్రసూనాంబికాదేవి అమ్మవారు

## ఆకట్టుకుంటున్న అలంకారాలు

**శ్రీకాళహస్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో అలంకారాలు ఆకట్టుకుంటున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని బెజవాడ కనకదుర్గమ్మ, జ్ఞాన ప్రసూనాంబదేవి, బొమ్మల కొలువు అనుబంధ ఆలయాలైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం, ముత్యాలమ్మ ఆలయం ఏడుగంగమ్మలు నిల్చుస్థలం, శ్రీవాసవి కన్యకారపరమేశ్వరి ఆలయాల్లో అలంకారాలు పోటీలు నిర్వహిస్తున్నారు. ఏడు గంగమ్మల ఆలయంలో, ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి 'దుర్గాదేవి' అలంకారంలో ఇట్టే ఆకట్టుకుంది. కాగా నవమి సందర్భంగా అమ్మవారి

ఆలయాల్లో అలంకారాలు ఆకట్టుకుంటుండగా మహిళలు విశేష సంఖ్యలో హాజరై నోములు నోచుకున్నారు. అమ్మవారిని చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దుతున్నారు. కనకాచలంపై రోజు రోజుకు మహిళా భక్తుల సంఖ్య పెరుగుతుంది. నవమి సందర్భంగా వేకువజాము నుంచి మహిళలు మొక్కులు తీర్చుకొనుటకు కొండపైకి వెళుతూ కనబడ్డారు.

ఇక ఆలయంలో బొమ్మల కొలువు, బెజవాడ కనక దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న అలంకారాలు కన్నులు మిరుమిట్లు గొల్పుతుంది. ఆలయంలో మహానవమి సందర్భంగా దుర్గాదేవి అలంకారాలో ఆకట్టుకుంది. బొమ్మల కొలువులో సిద్ధిదాత్రి దేవిగా దర్శనమిచ్చారు. రాత్రి అమ్మ వారిని ఎంతోచక్కగా మహిషాసుర మర్థిని అలంకా రంలో ఆలయంలో లోపు బాలజ్ఞానాంబిక ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడ నైవేద్యాలు, దీపారాధన నిర్వహించారు. గురువారం పట్టణంలోని పలు దుకాణదారులు తమ దుకాణా లకు నవమి పూజలు జరిపారు. దుకాణాల్ని మామిడి తోరణాలతో ముస్తాబు చేసి, అరటి చెట్లతో ఆకట్టుకున్నారు. ఇక ముత్యాలమ్మ అమ్మ వారు, ఆలయంలో వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు మహిషాసురమర్ధినిలో దర్శనమిచ్చారు.

**కనకాచలంపై ప్రత్యేక ఏర్పాట్లు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మకు ప్రత్యేకాలంకారాలు జరిపారు. వేకువ జాము నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అమ్మ వారికి మహిషాసుర మర్ధిని అలంకరణ, కుంకుమ అభిషేకాలు జరిపారు. బంగారమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన అలంకారా లతో దక్షిణకైలాస్ నగర్, రాజీవ్ నగర్, ఎల్ఐసి కాలనీల్లోని ప్రజలు అమ్మవారిని దర్శించుకొని పొంగళ్ళు పెట్టుకున్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వరా లయంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి అలంకారాలు అకట్టుకున్నాయి. అతిధులుకూడా దర్శించుకున్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.

## 108 మూలమంత్రాలతో కార్తీకమాసంలో శ్రీవేంకటేశ్వర దివ్యానుగ్రహ విశేషహోమం



**తిరుమల, అక్టోబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం తిరుపతినగరంలోని అలిపిరి వద్ద ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో కార్తీకమాసంలో శ్రీవేంకటేశ్వర దివ్యానుగ్రహ విశేష హోమం ప్రారంభించనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అలిపిరి సప్తగిరి గోప్రదక్షిణ మండపం వద్ద ప్రతిరోజూ ఈ విశేష హోమం జరిపిస్తామన్నారు. వైఖానస శాస్త్రానుసారం శ్రీవేంకటేశ్వర దివ్యానుగ్రహ హోమంనందు స్వామివారి పరిపూర్ణ తత్త్వాన్ని ఆవిష్కరించే ఉపనిషత్తులు శ్రీపారమాత్మిక ఉపనిషత్తులోని 108 మూలమంత్రాలతో హోమం జరుగుతంది. ఈ విశేషహోమంలో ప్రతిరోజూ భక్తసంకల్పం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సద్యోన్కురార్పణము, రక్షాబంధనం, అగ్నిప్రతిష్టాపనం, కుంభార్చనలు విశేష పారమాత్మిక మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, కుంభసమర్పణం, నైవేద్యం, నీరాజనం, భక్తులకు ఆశీర్వచనం, హోమ ప్రసాద వితరణ తదితరులు ఉంటాయి. గృహస్థభక్తులు ధోవతి, చీర ధరించి హోమంలో పాల్గొనాలి. ఈ విశేషహోమం నిర్వహణపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## పొగ ఆరోగ్య హానికరంపై అవగాహన సదస్సు

**విశాఖపట్నం, అక్టోబరు 22, ప్రభాతవార్త :** విశాఖపట్నం బీచ్‌రోడ్‌పై ఎమ్‌సిఎ జంక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో పబ్లిక్ ఎంగేజ్‌మెంట్ ప్రచారం సిగ్నేచర్ క్యాంపైన్ మరియు వినియోగదారుల హెల్త్ అవేర్నెస్‌లో భాగంగా పొగ త్రాగడం మరియు నివారణ, పొగ తాగుట ఆరోగ్య హానికరం ప్లేకార్డులు ప్రదర్శన చేస్తూ అవగాహన కలిపిస్తూ ఎందుకు పొగ తాగాలనిపిస్తుందన్న విషయంపై ప్రజల యొక్క సలహాలు తీసుకొంటూ సర్వే కొనసాగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపి జివిఎల్ నరసింహారావు కార్యక్రమ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ 'సిఆర్‌వో' ఇటువంటి కార్యక్రమం చేయడం శుభ పరిణామమన్నారు. సినిమాలో ధూమపానం ఒక హీరోయిజంగా చూపిస్తున్నారని, ధూమపానం వదులుకున్న వారిని అభినందించి బహుమతులు అందచేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. జాతీయ అధ్యక్షులు నవీన్ ప్రకాష్ శర్మ మాట్లాడుతూ నెల రోజుల నుండి పది రాష్ట్రాల్లో ప్రచారం కొనసాగిస్తున్నామని తెలిపారు. వినియోగదారుల హక్కులు మరియు ఆరోగ్యంపై భారతదేశ మంతటా ప్రచారం చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాస నాయుడు, జాతీయ కార్యదర్శి డా.ముల వెంకటరావు'లు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు సహకారంతో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో వినియోగదారులకు విద్య, హక్కులు మరియు ఆరోగ్యంపై ప్రచారం చేస్తున్నామన్నారు. కొనుగోలు విషయంలో జాగ్రత్త, ప్రాణ హానికర పదార్థాలపై అప్రత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో




సదస్సులో మాట్లాడుతున్న ఎంపి జివిఎల్ నరసింహారావు

రాష్ట్ర ఉపాధ్యక్షులు డి చంద్రశేఖర్, శ్రీధర్, లోగిశా గణేష్, పల్లి శ్రీనివాసు నాయుడు, బిసి నాయకులు అడారి కిషోర్, విశాఖపట్నం ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రెసిడెంట్ రాజకుమారి, ప్రెసిడెంట్ కాంట్రాక్ట్ లెక్చరర్లు అసోసియేషన్ రోతు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## 'పుష్కర' నీరందక ఎండుతున్న వరి పొలాలు



### రైతుల పంటకు నీరందిస్తారా.. నష్ట పరిహారం ఇస్తారా?

### జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర డిమాండ్

**కాకినాడ, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మెట్ట ప్రాంతాన్ని గోదావరి జిల్లాలతో సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో నిర్మించిన శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సక్రమంగా నీరందించకలేక ప్రభుత్వం, అధికారులు వైఫల్యం చెందడంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు నీరందక ఎండిపోతున్నాయని రైతులు మొర పెడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగ్గంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జనం కోసం జనసేన మహాయజ్ఞం 683వరోజు జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో ఇంటింటికి తిరుగుతున్న నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్రను రైతులంతా కలిసి ఆయన్ను పోలాల్లోకి తీసుకుని వెళ్లి తమ గోడు వెళ్లబోసుకుంటూ కన్నీటి పర్వంతమయ్యారు. కాండ్రేగుల గ్రామంలోని రైతులు నిమ్మల శ్రీను, దారబందం వెంకట రమణ, తుంపాల సోమనన దొర, వరుపుల రంగారావు, సూరాబత్తుల ఏసుబాబు, తుంపాల రాజు, కర్నాకుల రమణలు మాట్లాడుతూ పుష్కర కాలువ నీరువస్తుందని ఆ నీటిపై ఆధార పడి ఒక్కొక్కరు ఎకరానికి 35 నుండి 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి, మిరప, బెండ లాంటి పంటలు వేశామని కానీ వస్తుందనుకున్న పుష్కర సాగునీరు సమయానికిరాక పెట్టిన పంటలు అన్ని ఎండిపోయి కనీసం పశువులు తినడానికి కూడా పనికిరాకుండా పోయాయని వాపోయారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ల క్ష్య వైఖరి వల్ల తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకంలో పాడైపోయిన మోటార్లను, పైపులైన్లను తగిన సమయంలో మరమ్మతులు చేయించక రైతులకు సాగునీరు అందించక వారు వేసిన పంటలు అన్ని ఎండిపోయి వారు నష్టాలు పాలవడానికి కారణమయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, నాయకులు వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 50వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని లేకుంటే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందే వరకూ దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని జనసేన పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉత్తరాంధ్రను అవమానించిన పెద్దిరెడ్డిని బర్తరఫ్ చేయాలి

### - టిడిపి నేత కిమిడి కళావెంకట్రావు

**అమరావతి, అక్టోబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శ్రీకాకుళం నుంచి కుప్పం కు టిడిపి కార్యకర్తలు చేపట్టిన్ సైకిల్ యాత్రపై వైకాపా సైకోల ప్రవర్తన కలచివేసిందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు పేర్కొన్నారు.. ఉత్తరాంధ్రను అవమానించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాస్తున్నారన్నారు.. చొక్కాలిప్పించి ఒంటిపై నిల్చోబెట్టటానికి మనసెలాఒప్పిందన్నారు.. ఇది మీ రాచరికమా? లేక పెత్తందరీ పోకడలా అని పెద్దిరెడ్డిని నిలదీశారు.. ఘటన జరిగి రెండు రోజులైనా సిఎం స్పందించకపోవటం సైకో మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు.. పుంగనూరులోఅడుగుపెట్టి మళ్లీ వెళ్తారా అని హెచ్చరిస్తారా అంటూ ప్రశ్నించారు..పుంగనూరుఏమైనా పాకిస్థానా? దేశ సరిహద్దుల్లోలేని ఆంక్షలు పుంగనూరులో ఉన్నాయని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర సంపద, భూములపైనే వైకాపా కన్నుడ తప్ప.. ఈ ప్రాంత ప్రజలపై ఏమాత్రం గౌరవం లేదనానరు. ఘటనపై కనీసం శ్రీకాకుల: జిల్లాకు చెందిన మంత్రులు కూడ స్పందించకపోవటం చూస్తే వారి భానిసత్వం ఏస్థాయిలో ఉందో అర్థం పడుతోందన్నారు. వైకాపాలోని సిఎం సామాజిక వర్గానికి గులాంగిరి చేయటం మానుకోవాలన్నారు.

## భక్తి శ్రద్ధలతో శివయ్య ఆయుధ పూజ



ఆలయంలో ఆయుధ పూజలు జరుపుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 22 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్దలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరుకాగా ఆలయ పోరోహితులు అర్ధగిరి పర్యవేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఆలయంలోని ఆకాశ వినాయక ఆలయానికి సమీపంలోని నిత్యకళ్యాణోత్సవం మండపం వద్ద ఆయుధ పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఇక్కడ పూజలకు వాడే వస్తువులు, అలాగే ఉత్సవ మూర్తులును ఏర్పాటు చేసారు. ఇక్కడ హోమాలు ఏర్పాటు చేసారు.

పోరోహితులు అర్ధగిరిస్వామి, అలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, నీరంజన్ గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆయుధ పూజల్ని నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయుధ పూజలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పూజలు నిర్వహించారు. అలంకార కవచాల్ని చక్కగా స్వామి రూపంలో రూపొందించారు. వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా పూజలు నిర్వహించి హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పోరోహితులు అర్ధగిరి స్వామివేదపండితులు విశ్వనాథ్ శర్మ, అవినాష్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ, శివప్రసాద్ అర్ధగిరి, సూపరింటెండెంట్ నాగభూషణం, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బస్సు యాత్ర చేసే అర్హత జగన్‌కు లేదు

### ఇది దళితులు, మైనారిటీ, బిసిలపై దండయాత్రే: మాజీ మంత్రి జవహార్

**అమరావతి, అక్టోబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక బస్సు యాత్ర చేసే అర్హత సిఎం జగన్‌కు లేదనిమాజీ మంత్రి జవహార్ పేర్కొన్నారు. దళితుడిని హత్య చేసిన అనంతబాబు జగన్‌కు అప్తుడు అని అన్నారు.. బిసి, మైనారిటీల హంతకులు వైకాపా నేతలే అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీల సబ్‌ప్లాన్ నిధులు 1.14 లక్షల కోట్లను జగన్ దారిమళ్లించారన్నారు. 14లక్షల ఎకరాల అసైన్డ్ భూములును కాజేశారని ఆరోపించారు.. 120 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దుచేసిందని దుయ్యట్టారు.. 26 మంది బిసిలను హత్యచేశారని, 750 తప్పుడు కేసులు పెట్టారని విమర్శించారు. 2500 మందిపై దాడుల చేశారన్నారు.. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ రద్దు చేసినాణ్యమైన విద్య అందకుండా చేశారన్నారు. దళిత మైనారిటీ, గిరిజన వెనుకబడిన వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేసిన జగన్ సామాజిక యాత్ర ఎందుకు చేస్తున్నారో తెలపాలన్నారు.

## జగనాసుర వధకు జనం సిద్ధం: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సైకోని తరిమికొట్టినపుడే సామాన్యుడి బతుకులు బాగుపడతాయని, దేశమంతా రావణ దహనంతో దసరా చేసుకుంటోందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. జగనాసురుడి పాలనకు అంతంపలికి దసరా చేసుకుందామన్నారు. రాష్ట్రంలోని ఒక్కో మహిళ మహిషాసుర మర్దినిగా చెలరేగి జగన్‌రెడ్డి అరాచకాలను అంతం చేసేందుకు పంతం పూనారన్నారు. జననాసురుడి పీడపోవాలని నినదిస్తూ విజయదశమి నాడు శపథం చేద్దామన్నారు.. సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదంతో రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటలవరకు రాష్ట్రంలో ప్రతి గపడన నిలబడి శపథం పూనుదామని అన్నారు. జగన్‌రెడ్డి అనే దుష్టుడితో జరిగేపోరులో జన బాంధవుడు నారా చంద్రబాబుకి తోడుగా నిలిచి గెలిపించుకుందామన్నారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## బంగారురథంపై ఉభయదేవేరులతో మలయప్ప

### అశ్వాలుగా రథంలాగిన మహిళా భక్తులు

**తిరుమల,అక్టోబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు బ్రహ్మదేవుడే స్వయంగా కలియుగవైకుంఠం తిరుమలలో తొమ్మిదిరోజులపాటు నిర్వహించే నవరాత్రిబ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు ఆదివారం ఉదయం భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి మహోన్నత బంగారురథంపై అధిరోహించాడు. బంగారు గుర్రాలు పూన్చిన స్వర్ణరథాన్ని స్వయంగా మహిళా భక్తులే గోవిందనామస్మరణలతో రథం లాగడం ప్రత్యేకత. ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామిని ఆలయంముందు మహోన్నత బంగారురథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాడవీధుల్లో ప్రదక్షిణగా బయలుదేరింది. స్వామివారి స్వర్ణరథంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామ సంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు మిన్నుముట్టాయి. శ్రీహరి గరుడ ధ్వజుడై నాలుగు గుర్రాలు పూన్చిన బంగారురథంపై విహరించాడు. తిరుమాడవీధులలో స్వర్ణ రథోత్సవంలో ఎలాంటి అపశృతులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, ఏపిఆర్ఓనీలిమ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.



## కల్కి అలంకరణలో 'అశ్వవాహనంపై' శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబరు 22 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరునికి తొమ్మిదిరోజులు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాల ఘట్టంలో చివరివాహనంగా ఆదివారం రాత్రి అశ్వవాహనసేవ జరిగింది. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ, ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. ఇంద్రునికి ఏనుగుతోబాటు గుర్రం కూడా వాహనంగా వుంది. ఆధ్యాత్మికంగా పరమాత్మే అశ్వం. ఆయనే మనహృదయంలోవుండి ఇంద్రియాల్ని నియంత్రిస్తున్నాడు. శ్రీమహావిష్ణువు కలియుగంలో తొలుత వేంకటాచలం చేరి అనంతరం పద్మావతిదేవిని పెండ్లాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. ఈ గుర్రమే తనకు వివాహ వాతావరణాన్ని కల్పించదనడంలో ప్రముఖ సాధనమైంది. అశ్వవాహనం ఓంకారానికి సంకేతమై కుండలినీ యోగంతో ప్రణవాన్ని చేరి, ఆనిందించే తత్త్వాన్ని ఈ బ్రహ్మోత్సవాలు కలిగిస్తున్నాయి.



## నేడే 'చక్రస్నానమహోత్సవం'

### ముగింపునకు చేరుకున్న నవరాత్రిబ్రహ్మోత్సవాలు

**తిరుమల, అక్టోబరు 22ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రంశేషాచలంకొండల్లో సప్తగిరుల్లో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవ వైభవం సోమవారం (నేటి)ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనసేవ ఆదివారంరాత్రి జరిగింది. చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న పుష్కరిణిలో జరుగుతుంది. సోమవారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య శుభముహూర్తాన ఈ పవిత్రకార్యక్రమం నిర్వహిస్తారు. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు మలయప్పస్వామివారికి ఉభయ దేవేరులకు విశేష తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు, పెరుగు, నెయ్యి, తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రసుగంధద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. ధూపదీపాలతోస్వామివారు ప్రసన్నుడవుతాడు. చక్రస్నా సమయంలో భక్తులు, అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర స్నానం ఆచరిస్తారు. ఇప్పటికే టిటిడి అధికారులు, పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లుచేసింది. భక్తులు రోజంతా పవిత్ర స్నానం ఆచరించేలా అన్ని చర్యలు తీసుకుంది. ఈ పవిత్ర కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, అవరోహణం ఉండవు.

**చక్రస్నానమహోత్సవానికి సిద్ధం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**

ఏడుకొండలదేవుడి తొమ్మిదిరోజుల నవరాత్రిబ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయంతో ముగింపుకుచేరుకొంటున్నాయి. బ్రహ్మోత్సవాల్లో చివరిఘట్టం చక్రస్నానమహోత్సవం స్వామివారిపుష్కరిణిలో జరుగుతుంది. నేటి ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఎంతో పవిత్రమైన చక్రస్నానమహోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసినట్లు టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో చక్రస్నాన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. టిటిడి అధికారలు, విజిలెన్స్, పోలీసులు సమన్వయంచేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తారాన్నారు.

వార్త

సాధారణమైన జీవనం, ఉన్నతమైన భావాలు కల మనిషి ధన్యుడు.
-వర్డ్స్‌వర్త్

# 'దసరా' కూడా వివాదమేనా?

ఏ శాస్త్రమైనా మథించిన కొద్దీ కొత్త విషయాలు ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు, స్వామీజీలు, పీఠాధిపతులు, ఇతర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని ఆంతర్యాన్ని, తమ మారిన కాల,మాన పరిస్థితులకు అనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన వీటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసం మాత్రమే కాదు ఆరాధన కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే ఈ పెద్దల పాత్రే కీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమే కాదు వీలైనంత వరకు ఆచరించి చూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి ప్రవర్తన ఉండాలి. అందుకు భిన్నంగా వారి ప్రవర్తన ఉన్నట్లు ప్రజలు భావిస్తే, గ్రహిస్తే,వారి బోధనలకు విశ్వసనీయత ఉండదు. అందుకే కొందరు పీఠాధిపతులకు, మఠాధిపతులకు, స్వాములకు ఎక్కడలేని ప్రజాదరణ ఉండి జనం వారి ప్రవచనాలను వినేందుకు తండోప తండాలుగా తరలివస్తుంటారు. మరికొందరు స్వామీజీల ప్రసంగాలకు రాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలిజనాన్ని తరలించాల్సి వస్తున్నది. వాస్తవంగా భారతీయ సంస్కృతిలో శాస్త్రాలకు కొరత లేదు. అన్నింటికి నిర్దిష్టమైన విధి విధానాలున్నాయి. ఏది ఎప్పుడు చేయాలనే వివరాలను చాలాస్పష్టంగా శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. అర్థం చేసుకొని అన్వయించడంలోనే అసలు విషయం దాగి ఉంది. తెలుగు ప్రజలకు ఎన్నో పండుగలున్నాయి. అందులో దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది లాంటి ముఖ్యపండుగలను పేర్కొనవచ్చు. తెలంగాణకు సంబంధించి దసరా పండుగ అత్యంత ముఖ్యమైన వాటిలో ఒకటిగా చెప్పొచ్చు. అలాంటి పండుగను ఏ రోజు చేసుకోవాలన్న విషయంలో ఎంతటి వివాదాస్పదం చేస్తున్నారో చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ నెల 23వ తేదీ సోమవారం నాడే దసరా పండుగ చేసుకోవాలని కొందరు శాస్త్రజ్ఞులంటే మరికొందరు 24వ తేదీ మంగళవారం నాడే పండుగను ఆచరించాలని అంటున్నారు. ఇలా పండుగల వివాదం రావడం ఇది మొదటిది కాదు. చివరిది కూడా కాకపోవచ్చు. ఉగాది విషయంలో ఎన్నోసార్లు అభిప్రాయబేధాలు ఏర్పడ్డాయి. అయితే ఇందులో పాలకులపాత్ర కీలకమైంది. వారి ఆదేశాల మేరకు నిర్ణయాలకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల్లోని ప్రజలందరూ పండుగ చేసుకుంటారని చెప్పడం లేదు. సెలవు ప్రకటించే అధికారం పాలకుల చేతుల్లో ఉంటుంది. కనుక వారి నిర్ణయాలకు కొంత ప్రాముఖ్యత ఉంటుంది. ఎవరిని అడిగి, ఎవరి సలహా సంప్రదింపుల మేరకు పాలకులు నిర్ణయం తీసుకున్నారో కానీ ఈ నెల 24న మంగళవారం దసరా పండుగ నిర్ణయించి జనవరిలో విడుదల చేసిన ప్రభుత్వ సెలవుల క్యాలెండర్‌లో ప్రకటించారు. కొన్ని క్యాలెండర్‌లలో, పంచాంగంలో కూడా మంగళవారంగా నిర్ణయించారు. తీరా పండుగ వచ్చే సమయానికి మంగళవారం కాదు 23వ తేదీ సోమవారమే పండుగ అని వాదనలు ఎక్కువయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ వివాదం జోలికిపోకుండా రెండు రోజులు పండుగ చేసుకునేలా సోమ, మంగళ వారాలు సెలవు ప్రకటించారు. ఇలాంటి నిర్ణయాల్లో వివాదాలు లేవనెత్తడం, ప్రజల్లో ముఖ్యంగా హిందూమత సంప్రదా యాలను, దైవాలను విశ్వసించే వారిలో ఎలాంటి ప్రభా వం చూపుతుందోనన్న విషయం పండితులు, స్వామీజీలు ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో పెరుగు తున్న మానసిక ఒత్తిడుల నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవంపట్ల మొగ్గు చూపే వారిసంఖ్య క్రమేణా పెరుగుతున్నది. గతంలో యాభై, అరవై యేళ్లు దాటినవారే గుడికి వెళ్లేవారు. ఈ వయసులో గుడులు, గోపురాలెందుకని పిల్లలను వారించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వయసుతో నిమిత్తం లేకుండా చిన్నా,పెద్ద అందరూ దేవాలయాలకు వెళ్తున్నారు. దేవుడికి సమర్పించుకునే కానుకలు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయోనన్న అనుమానాలు పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు సమర్పించుకుంటున్నారు. అదే సమయంలో దేవుడి సొమ్మును దిగమింగే స్వాహాకారుల సంఖ్య కూడా పెరుగుతున్నది. మఠాధిపతులు,స్వామీజీలు, సంతులు, యోగులు, సిద్ధాంతులు, తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. చిన్న చిన్న విషయాల్లో వివాదాలకు దిగి ఒకరినొకరు తులనాడుకొని చులకనచేసుకుంటే ఆ ప్రభావం మొత్తం సమాజంపైనే పడుతుందనే విషయాన్ని విస్మరించరాదు. రాజకీయ నేతలు, పాలకుల మెప్పుకోసం కొందరు స్వామీజీలు, పంచాంగకర్తలు శాస్త్రాలను కూడా వక్రీకరించడంలో పోటీపడుతున్నారనే అభిప్రాయం జనంలో రాను రాను బలపడుతున్నది. సమాజానికి ఏమాత్రం మంచిది కాదు. సంసారనిమగ్నుడైన మానవుని మనోవ్యాకులతను పోగొట్టేందుకు సుఖదుఃఖాలను సమానంగా చూసేందుకు పాపపుణ్యాలను వివరించి వాటివల్ల సంభవించే ఫలితాలను తెలిపి సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మ కర్మిష్టులైన మన పూర్వులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించడంలో, ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి. అంతేకాదు కోట్లాది మందికి సంబంధించిన ఇలాంటి విషయాల్లో నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆధ్యాత్మికవిద్యలో ఆరితేరి పంచాంగశాస్త్రం పట్ల సమగ్ర అవగాహన ఉండి సత్ప్రవర్తన కలిగి ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలకు తలొగ్గని, జనాదరణ పొందిన పండితుల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకోవాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే గాక, స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.



జోసెఫ్ కన్రాడ్

# ప్రజావాక్కు



## ప్రకృతిని కాపాడుకుందాం

మనిషి దురాలోచనతోనే ప్రకృతినాశనం అవుతోంది. ఫలితంగా గుండె నిండా గాలి పీల్చుకున్న ప్రతిసారీ చిటికెడు కాలుష్యాన్ని కూడా ఊపిరితిత్తుల్లో నింపుకుంటున్నాం. మనవల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లడంతో అకాల వర్షాలు పంటలను మింగేస్తున్నాయి. మండే ఎండలకు భూగర్భజలాలు అడుగంటిపోయి, తాగేందుకు గుక్కెడు మంచినీళ్ల దొరకడం గగనమైపోతోంది. ప్రకృతి మనుషుల అవసరాలు తీర్చగలదు కాని అత్యాశలను తీర్చలేదు. అభివృద్ధి పేరుతో సమూలంగా సంపదను దోచేస్తున్నారు. మాయమైపోతున్న అడవులు, పరిసరాలు కోల్పోతున్న పచ్చదనం,ఎండిపోయి జీవకళలేని నదులు ఈ దోపిడీకి ప్రత్యక్ష సాక్ష్యులు. ఎండలు మండిపోతుండడంతో కాలుష్యం బాధిస్తోంది. ఒకపక్క అకాలవర్షాలు, మరోపక్క అడవిలో మంటలు ఇవన్నీ చూస్తుంటే మనిషిమీద ప్రకృతి ప్రతిదాడి చేస్తోందనని పిస్తోంది. ఇంత జరుగుతున్నా మనుషులకు చీమ కుట్టినట్టయినాలేదు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మనిషి ప్రకృతితో యుద్ధం చేయడం ఆపి సహజీవనం చేయడం నేర్చుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## పార్టీలతో గందరగోళం

తమ మానాన తాము పాలన చేసుకుంటుంటె వారిని డిస్టర్బ్ చేయడానికి ప్రజలను కన్‌ఫ్యూజన్‌లో పడేయడానికి ఈ మధ్య చాలా మంది బయలుదేరుతున్నారు. పాలకులపై ఉన్న కోపం అయిష్టంతో వారిపై అడ్డదిడ్డమైన విమర్శలు చేస్తున్నారు. అధికారంలోంచి దింపటమే లక్ష్యంగా పని చేస్తున్నారు. రాజకీయ ప్రవేశానికి ఎటువంటి అర్హత అవసరం లేకపోవడంతో ఎవరు పడితే వారు పార్టీలు పెట్టుకుంటూ జనంమీద పడుతున్నారు.

-రాశి, హైదరాబాద్

## చట్టానికి తూట్లు

వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వినియోగించుకోవడానికి ముందు ఆయా వ్యక్తులబేషరతు అంగీకారాన్ని కంపెనీలు తీసుకోవడం తప్పనిసరి అని 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్' చట్టం స్పష్టంచేస్తోంది. సదరు వ్యక్తులకు తమ వివరాలను దేని కోసం వినియోగిస్తున్నారన్న దానిపై కంపెనీలు పూర్తి స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. దేని కోసం వివరాలను సేకరించారో ఆ పనికోసమే వినియోగించాలి. అయితేవినియోగదారుల వ్యక్తిగత డేటాను అనధికారికంగా సేకరిస్తున్న కొన్ని సంస్థలు వాటిని ఇతర కంపెనీలకు అమ్ముకుంటూ డిపిడిపి చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. కొన్నిసార్లు ఈడేటా విదేశాలకు కూడా అక్రమంగా తరలిపోయిందని పలు ఘటనలు తెలియచేస్తున్నాయి.

-ఎన్. రామ్‌కిశోర్, శ్రీకాకుళం

## వేగం మన పాలిట శాపం

వేగం థ్రిల్లింగ్‌గా, ఆసక్తికరంగా ఉంటుంది. కానీ అది మన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తుంది. ప్రతి యేడాది రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల బారినపడి వేలాది మంది మృత్యువాతపడటం అనేది సర్వసాధారణ విషయంగా మారిపోయింది. విచ్చలవిడిగా మత్తుమందు సేవించి డ్రైవింగ్‌కు ఉపక్రమించడం, వేళకాని వేళ రోడ్డు ప్రయాణాలకు బయలుదేరడం ఈ రెండు కూడా మనిషి ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా కబళించి వేసే తీవ్ర హానికరమైన అంశాలే. ముఖ్యంగా ఈతరం యువత పెద్దలు చెప్పే విషయాలను పెడచెవిన పెడుతూ వేగంగా వెళ్లడమే తమ అభిమతం అంటూ ఏ మాత్రం జాగ్రత్తలు పాటించకుండా బైకులపై జెడ్ స్పీడ్ వేగంతో దూసుకుపోతూ, బైక్, కార్ల రేసులు పెట్టుకొని మరీ వేగానికి మారు పేరైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లా ఢీ అంటే ఢీ అంటూ దుస్సాహసానికి ఒడిగడుతూ తమ ప్రాణాలను తామే చేజేతులారా హరించుకుంటుండటం, ఇతరుల ప్రాణాలను సైతం కబళిస్తుండటం అత్యంత బాధాకరం, విషాదకరం.

-బి.మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## సాధారణ బోగీల సంఖ్యను పెంచాలి

భారతదేశంలోని రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థ అతిపెద్దది. నిత్యం వేలమందికిపైగా ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. ప్రతిరోజు కొన్నివేల కోట్ల రూపాయల ఆదాయం రైల్వే వ్యవస్థకు వస్తుంది. అయితే ఇప్పుడున్న అన్ని రైళ్లలో సాధారణ బోగీలుచాలాతక్కువగా ఉంటున్నాయి. కొన్నిసంవత్సరాల నుంచి వీటి సంఖ్యను కేంద్ర ప్రభుత్వం పెంచడం లేదు. అందువల్ల ప్రజలు చాలాఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా పండుగ రోజుల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల అదనపురైళ్లను ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. దీనివల్ల ఎటువంటి ప్రయోజనం ఉండడంలేదు. నిన్న ప్రధానమంత్రిదేశంలోనే తొలి ఒరిజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్‌సిస్టమ్ కారిడార్‌ను ప్రారంభించారు.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## కోతుల బెడద తగ్గేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని గ్రామాలలో కోతుల బెడద తీవ్రరూపం దాల్చుతుంది. ముఖ్యంగా ఉమ్మడివరంగల్ జిల్లాలో కోతుల బాధ ప్రజలను తీవ్రఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నాయి. కోతులు విపరీతంగా తమ సంతతని పెంచుకుని నానా రభస చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ప్రతియేటా ఈ వానరముల ధాటికి తట్టుకోలేక పలు గ్రామాల ప్రజలు వలసపోతున్న సందర్భాలు కూడా ఉన్నాయి.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక వృద్ధి అంకెలలో కాదు ఆకలి తీర్చడంలో రావాలి

నివేదికలో వెలుగు చూసిన లోపాలను సరిచేసుకునే ప్రయత్నానికి బదులుగా నివేదికను తిరస్కరించడం ప్రభుత్వ అసహనానికి అద్దంపడుతోంది. సామాజిక,ఆర్థిక తారతమ్యాలు, ప్రబలి పోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకో లేకపోవడం, పోషక విలువలున్న ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత,లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు,ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి సార్వజనీయ ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతంచేయడం వంటి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి అమలు చేయాల్సిన తరుణమిది.

జి.కిశోర్ కుమార్

అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా నిర్దిష్ట సంవత్సరకాలంలో పేదరికస్థాయిని ట్రాక్ చేయడానికి, ఆకలి తీరుతెన్నులు కొలవడానికి ప్రపంచ ఆకలి సూచీ అనేది ఒక ముఖ్యమైన సాధనంగా పరిగణిస్తారు. విలువ, నాణ్యత, వాస్తవికత, అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రామాణికత వంటి శాస్త్రీయ ప్రమాణాలతో నిర్ధారించబడిన 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్' నివేదిక ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రపంచవ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనేదే ఈనివేదిక లక్ష్యం. ఆహారం సరిపడినంతగా దొరకకపోవడం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్‌మెంట్),5సంవత్సరాలలోపు పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం (చైల్డ్ స్టన్‌టింగ్),5 సంవత్సరాలలోపు పిల్లల్లో తీవ్రమైన పోషకాహారలేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవడం (చైల్డ్ వాస్టింగ్), 5 సంవత్సరాలోపు సరిపడ పోషకాహార లేమి వలన అనారోగ్యమైన వాతావరణం వలన జరుగుతున్న శిశుమరణాలు (చైల్డ్ మోర్టాలిటీ) వంటి నాలుగుకీలక సూచికలను కొలమానంగా పరిగణనలోకి తీసుకుని ప్రపంచ ఆకలి సూచీని లెక్కిస్తారు. వెయిటేజీపరంగా విశ్లేషించినప్పుడు హంగర్ ఇండెక్స్‌లో పోషకాహార లోపానికి 1/3, చైల్డ్ స్టన్‌టింగ్‌కు 1/6, చైల్డ్ వాస్టింగ్‌కు 1/6, శిశుమరణాలకు 1/3 వంతుగా ఇమిడి ఉంటుంది. ఆకలిసూచి తీవ్రతను 100 పాయింట్ల స్కేలు ప్రాతిపదికన నిర్ధారిస్తారు. స్కేలులో స్కోరు '0' ఉంటే ఆకలి లేని పరిస్థితులు, '100' ఉంటే ఘోరమైన పరిస్థితులు నెలకొని ఉన్నట్లుగా భావిస్తారు. ఈ స్కోరు 9.9 లేదా అంతకంటే తక్కువ వుంటే 'తక్కువగా' ఉందని, 10-19.9 మధ్య ఉంటే 'మోస్తరుగా' ఉందని, 20-34.9 మధ్య ఉంటే 'తీవ్రంగా' ఉందని, 35-49.9 ఉంటే 'ఆందోళనకరమని' 50 లేదా అంతకంటే ఎక్కువస్కోర్ నమోదు అయితే 'అత్యంత ఆందోళనకరమని' నిర్ధారిస్తారు. ఐర్లాండ్‌కు చెందిన కన్‌సర్న్ వరల్డ్‌వైడ్, జర్మనీకు చెందిన 'వెల్త్ హంగర్ లైఫ్' సంయుక్తంగా వివిధ గణాంకాల సూక్ష్మపరిశీలన అనంతరం నిపుణుల సమూహంతో తయారు చేసి 2006 నుంచి ప్రతియేటా ఈ నివేదికను విడుదల చేస్తున్నాయి. అక్టోబరు 12, 2023వ తేదీన ఈ రెండు నాన్-గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్స్ 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2023'ను విడుదల చేశాయి. గణాంకాలకు సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్, ఎఫ్‌ఎఓ, డిహెచ్‌ఎస్,యూఎన్‌ఐజిహెచ్‌ఇ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్థలు ప్రచురించిన నివేదికల ఆధారంగా పరిగణనలో తీసుకోబడినాయి. 125 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 28.7హంగర్ స్కోరుతో భారతదేశం 111వ స్థానంలో నిలిచింది. గత యేడాదితో పోలిస్తే మరొక నాలుగు స్థానాలకు దిగజారింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40దేశాల జాబితాలోభారతదేశం చేరడం శోచనీయం. మొత్తం 125దేశాల జాబితాలో ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో పోషకాహార లేమితో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడమనే సూచిక (చైల్డ్ స్టన్‌టింగ్)లో 18.7 శాతంగా నమోదై ప్రపంచంలోనే భారతదేశం అత్యధిక స్థాయిలో నిలవడం ఆందోళనకరం. పిల్లల పోషకాహారలేమికి సంబంధించిన అన్ని సూచికలలో చైల్డ్‌వాస్టింగ్ అనేది తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. ఏదైనా దేశంలో ఇది 15శాతం కంటే ఎక్కువ ఉంటే అత్యంత ఆందోళనకరమైన అంశంగా భావించబడుతుంది. చైల్డ్ వాస్టింగ్ సూచికలో 16.6 శాతంగా నమోదై, పోషకాహార లోప తీవ్రతను ప్రతిబింబించింది. 35 శాతం కంటే ఎక్కువ మంది



పిల్లలు ఈ జాబితాలో ఉన్నారు. ఐదు సంవత్సరాలలోపు శిశు మరణాల రేటు 3.1 శాతంగా నమోదైంది. 15-24 సంవత్సరాల యుక్త వయస్సు కలిగిన మహిళల్లో రక్త హీనతకు సంబంధించిన సూచికలో ప్రపంచంలోనే అధికంగాభారతదేశంలో 58.1 శాతంగా ఉండడం ప్రమాద తీవ్రతకు సంకేతం. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వాత తైమూర్, అఫ్ఘానిస్థాన్, హైతి, గునియా, లిబియా, కాంగో, సూడాన్, బురుండి, సోమాలియా, ఎమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికా వంటి 16దేశాలు మాత్రమే ఉండడం గమనార్హం. భారతదేశానికి పొరుగుదేశాలైన పాకిస్థాన్(102), బంగ్లాదేశ్ (81), నేపాల్ (69), శ్రీలంక (60) ర్యాంకులతో మన కంటే ముందునిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 9దేశాలు అత్యంత ప్రమాదకర స్థాయిలోను, 34 దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి. ఆకలిని తగ్గించే ప్రయత్నాలలో స్తబ్దత ఏర్పడిందని,2015 నాటి స్కోర్ 19.1 శాతంగా ఉండగా మధ్యలో కొంత మెరుగుదల సాధించినప్పటికీ ఆకలి సూచీ పోకడలలో తీవ్రత పునరావృతమై తిరిగి 18.3 శాతానికి చేరిందని, 2017 నుంచి పౌష్టికాహార లోపం ఉన్న ప్రజల సంఖ్య 572 మిలియన్ల నుంచి క్రమేపి పెరిగి సుమారు 735 మిలియన్ల స్థాయికి చేరిందని నివేదిక ఉటంకించింది. కరోనా మహమ్మారి, అంతర్జాతీయ సంఘర్షణలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, వాతావరణ మార్పులు వంటి సవాళ్లు ఈ స్తబ్దకు కారణాలని అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదికను భారత ప్రభుత్వం తిరస్కరించింది. ఇది ఆకలి లెక్కలలో లోపభూయిష్టమైన పద్ధతులను అవలంబించిందని అభివర్ణించింది. కేవలం మూడువేల మంది నమూనాగా నిర్వహించిన సర్వేతో పౌష్టికాహార లోపాన్ని నిర్ధారించడం అర్థరహితమని ఆరోపించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ, నివేదికలోని మూల్యాంకన పద్ధతిలో తీవ్ర లోపాలున్నాయని, మొత్తం నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవని, ఇది మొత్తం జనాభాకు ప్రాతినిధ్యం కాదని పేర్కొంది. నివేదిక విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉందని, ప్రభుత్వ పోషణ్ ట్రాకర్ ప్రకారం చైల్డ్ వాస్టింగ్‌కు సంబంధించిన 7.2 శాతం ఉండగా నివేదిక ఇచ్చిన గణాంకాలలో 18.7 శాతం చూపారని విమర్శించారు. ప్రభుత్వ విమర్శలను నిశితంగా విశ్లేషిస్తే వాటి వాదనలలో పసలేదనేది ప్రస్ఫుటమవుతోంది. ప్రభుత్వం తానిచ్చిన నేషనల్‌ఫ్యామిలీ హెల్త్‌సర్వే 2019-2021కి సంబంధించి ఇచ్చిన గణాంకాలలో చైల్డ్ వాస్టింగ్ 19.3 శాతంగా, చైల్డ్ స్టన్‌టింగ్ 35.5శాతంగా ఉంది. ఎస్‌ఓఎఫ్‌ఐ-2023 నివేదిక ప్రకారం కూడా భారతదేశంలో 24 కోట్ల మంది ప్రజలు పోషకాహారలేమితో ఉన్నారని తేల్చింది. ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ప్రపంచ నివేదిక 2023లో కూడా ఇది 16.6 శాతంగా ఉన్నది. ప్రజలకు ఆహారాన్ని హక్కుగా అందించే కృషిలో భాగంగా 'ఈట్ రైట్' రక్తహీనత,పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు 'పోషణ్', ప్రసూతి సమయంలో ప్రయోజనాలను అందించేందుకు ప్రధాన మంత్రి 'మాతృ వందన యోజన', ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను లబ్ధిదారులకు అందించేందుకు నిర్దేశించిన 'జాతీయ ఆహారభద్రతా చట్టం' రెండు సంవత్సరాలోపు శిశువుల పరిరక్షణకు 'ఇంద్రప్రస్థ, బడి పిల్లలకు 'మధ్యాహ్నభోజన పథకం' ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన' వంటి వివిధపథకాలు, కార్యక్రమాలు, చర్యల ద్వారా ఆకలిని తగ్గించి, పోషకాహారాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రచారార్భటంలోని డొల్లతనాన్ని ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశ స్థానం బహిర్గతం చేసింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కించడానికి ప్రాతిపదికగా ఉన్న 4సూచికలు ఐక్యరాజ్యసమితి లక్ష్యాలుగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగమనేది విస్మరించలేం. ప్రపంచ ఆకలి సూచీ లెక్కించే పద్ధతి కూడా ప్రపంచదేశాలతో ఆమోదించబడి కాలపరీక్షకు నిలిచిందనేది గమనార్హం. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారతదేశంలో నెలకొనిఉన్న ఆకలి తీవ్రతను పోషకాహారలేమిని పొంచిఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహార లోపాన్ని సరిచేసుకోవాల్సిన అవశ్యకతను ఈ నివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. నివేదికలో వెలుగు చూసిన లోపాలను సరిచేసుకునే ప్రయత్నానికి బదులుగా నివేదికను తిరస్కరించడం ప్రభుత్వ అసహనానికి అద్దంపడుతోంది. సామాజిక,ఆర్థిక తారతమ్యాలు, ప్రబలి పోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకో లేకపోవడం, పోషక విలువలున్న ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత,లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు,ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి సార్వజనీయ ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతంచేయడం వంటి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి అమలు చేయాల్సిన తరుణమిది. ●

# ఉచిత పథకాలతో ఊదరగొడుతున్న పార్టీలు

ఫిరోజ్ ఖాన్

బిఆర్‌ఎస్ ఎట్టకేలకు తన మేనిఫెస్టోను విడుదలచేసింది. కాంగ్రెస్ ఇప్పటికీ కసరత్తు చేస్తూనే ఉన్నది. మేనిఫెస్టో తయారీలో బిజెపి కమిటీ నిమగ్నమై ఉంది. అయితే పార్టీల హామీలు చూస్తే హుస్సాస్ పాటలా కనిపిస్తున్నాయి. ఒకరు మహాలక్ష్మి పేరుతో నెలకు రూ. 2500ఇస్తామంటే, మరొకరుసౌభాగ్యలక్ష్మి పేరుతో రూ.3000 మహిళలకు జీవన భృతికిందఇస్తామంటున్నారు. ఒకరు రూ.500కే గ్యాస్ అందచేస్తామంటే ఇంకొకరు రూ.400కే మీ ఇంటికి చేరుస్తామంటున్నారు. దీంతో ఉచితాలు, సబ్సిడీలు,సంక్షేమ పథకాల మధ్య స్పష్టమైన విభజనరేఖ ఉండాల్సిన అవసరముందనే చర్చమళ్లీ మొదలైంది. అంతేకాకుండా ఉచితాలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిల్‌పై ఇటీవలే సుప్రీంకోర్టు మధ్యప్రదేశ్, రాజస్థాన్,రాష్ట్రాలతోపాటు ఆర్బీఐ,ఎన్నికల సంఘానికి నోటీసులు జారీచేసింది. మరో రెండువారాల్లో ఈ పిటిషన్‌పై విచారణ జరగనున్నది. ఎన్నికలకు ముందే దీనిపై తీర్పు వస్తే ఆ ప్రభావం రాజకీయ పార్టీలపై పడే అవకాశముంది. ఓట్లకోసం ఉచిత పథకాలను అమలు చేయాలనుకోవడం దేశానికి ప్రమాదకరమని ప్రధాని మోడీ గతేడాది హెచ్చరించిన తర్వాత దేశవ్యాప్తంగా ఉచితాలు, సంక్షేమ పథకాలపై చర్చ మొదలైంది. సెమీ ఫైనల్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో పార్టీలు విడుదల చేస్తున్న మేనిఫెస్టోలతో ఈ చర్చ మరింత ఎక్కువగా జరుగుతున్నది. అయితే అసమానతలను తగ్గించేందుకు ప్రవేశపెట్టే పథకాలు ఉచితాలుగా చూడవద్దని కొన్ని పార్టీలు వాదిస్తుండగా, ప్రభుత్వ నిధులను ఇష్టమొచ్చినట్లు పంచేయడం సరికాదని మరికొందరు అంటున్నారు. మరోవైపు పెద్దపెద్దవ్యాపార సంస్థలకు ప్రభుత్వం పన్నురాయితీలు, రుణమాఫీలు ఇస్తున్నప్పుడు పేదలకు ఇచ్చేసబ్సిడీలను మాత్రమే ఉచిత పథకాలని ఎందుకంటారనే ప్రశ్న సైతంఉన్నది. దీంతో ఉచితాలకు, సంక్షేమాలకు లక్ష్మణరేఖ ఎవరు గీస్తారనే చర్చప్రస్తుతం దేశంలోజరుగుతున్నది. ఉచిత పథకాలు ఓటర్లఆలోచనా తీరుపై కొంత మేరకైనా ప్రభావం చూపిస్తాయనడం కాదనలేని వాస్తవం. అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితు లను బేరీజు వేసుకొని ఏమేరకు పార్టీలు వాటిని అమలుచేస్తాయో ఓటరు ఆలోచించి నిర్ణయం తీసుకుంటాడనడానికి ఇది నిదర్శనం. తెలంగాణలో ఇప్పటికే కాంగ్రెస్ సిక్స్ గ్యారెంటీస్‌ను ప్రకటించింది. ఇందులో మహాలక్ష్మి,చేయూత, రైతుభరోసా పథకాలునేరుగా లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేసేవే. బిఆర్‌ఎస్ ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రైతుబంధు, ఆసరా, సౌభాగ్యలక్ష్మి పథకాలు సైతంనేరుగా నగదు బదలీ రూపంలో అందే ప్రోత్సాహకమే. తెలంగాణలో ప్రస్తుతం బిజెపి మేనిఫెస్టో రిలీజ్ కాక పోయినా వివిధరాష్ట్రాల్లో బిజెపిని చూసినా ఉచిత, సంక్షేమ పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇప్పటికే కేంద్రం రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నది. ఆయారాష్ట్రాల్లో ప్రతిపక్షాలు సైతం అనేక ఉచిత హామీలను ఇస్తున్నాయి. అయితే ఇందులో ఏవిచట్టబద్ధమైన సంక్షేమ పథకాలు? ఏవి ఉచితాలు?అనేది చెప్పడం చాలా కష్టం. అయితే వ్యక్తి ప్రయోజనం కంటే సమాజానికి ప్రయోజనాన్ని చేకూర్చే విద్య, ఆరోగ్యం వంటి ప్రోత్సహించేలా చేపట్టే చర్యలు మంచి ఫలితాలు ఇస్తాయని ఆర్థికవేత్తలు చెబుతున్నమాట. అయితే సంక్షేమం పేరిట అమలు చేసే పథకాలు ఆరాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగించవద్దనే అభిప్రాయం సైతం వ్యక్తమవుతున్నది. నగదును నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో వేసే బదులు, వారికి జీవనోపాధి చూపిస్తూ సబ్సిడీలద్వారా లాభం చేకూర్చడం మంచి విషయమవుతుందని కొందరు ఆర్థికవేత్తలమాట. రైతుబంధు పేరుతో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతుల అకౌంట్లలో యేడాదికి రూ.10వేలను జమ చేస్తున్నది. అయితే ఇది అమలు చేసినప్పటి నుంచి గిట్టుబాటు ధర, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు, వివిధ రకాల సబ్సిడీలకు మంగళం పాడింది. ఈ పెట్టుబడి సాయం చిన్న, సన్నకారు రైతులకు మంచిగానే మేలు చేస్తున్నది. అయితే ప్రభుత్వాలకు పన్ను కడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నవారు, వ్యవసాయ చేయనివారు సైతం దీని ద్వారా లబ్ధిపొందుతున్నారు. అదే సమయంలో వివిధ సబ్సిడీలకు అర్హులు దూరమవుతున్నారు. దీంతో నేరుగా నగదు బదలీ చేయడం కంటే ఉచిత విద్యుత్, ఎరువులు, వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ వంటివి పెంచితే అర్హులైన వారికి ఎక్కువ లాభం చేకూరుతుంది. ●


# రాగద్వేషాలకు నైతికత తాకట్టు

బి. లలితానంద ప్రసాద్

దుర్మార్గుల దురాగతాల కన్నా మేధావుల మౌనం మరింత ప్రమాదకరం అంటుంటారు. అది కొంత కాలంగా మన దేశంలో అన్ని స్థాయిలలో కనిపిస్తోంది. దీనికి మించి రాగద్వేషాలతో ఓలలాడే మేధావులు ఇంకా ఎంతో ప్రమాదకారులు. విధ్వంసకారులనేది కళ్లముందు కనిపిస్తున్న కఠికనిజం. ఇందుకు ఎప్పటికప్పుడు సాక్షాత్కరించే ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. వీరి పాక్షిక, ద్వంద్వ ప్రమాణాలకు, బహుళనీతులకు, రీతులకు యావత్తు సమాజం అనుదినం ఏదో రీతిలో మూల్యం చెల్లిస్తూనే ఉంది. పోనీ ఈ పతన విలువలు పాటించేవారు ఏమైనా చిన్నాచితకా అంటే ఏమాత్రం కాదు. వీరంతా లేక వీరిలో అనేకులు పూర్వాశ్రమంలో రాజ్యాంగబద్ధ వ్యవస్థలలో ఉన్నత పదవులు నిర్వహించినవారు. నిరంతరం జనవాళికి సూక్తిముక్తావళి ప్రబోధించినవారు. ఇందుకు తాజా తిరుగులేని నిదర్శనం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కాగ్ రిపోర్టు (కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా)కు సంబంధించినది. ఈ కాగ్ స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థ. దీని నివేదిక సాధికారత తిరుగులేనిది. దీనిలో ప్రస్తావించిన అంశాలలో రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించిన అప్పులకు సంబంధించినవి. అసెంబ్లీలో ఎలా అవి ఎలాంటి చర్చలు లేకుండా ఆమోదించింది వివరాలన్నీ ఉన్నాయి. వీటితోపాటు రాజధానికి సంబంధించినవి, అక్కడ భూ కేటాయింపులకు సంబంధించినవి కూడా ప్రస్తావించింది. నిజమైన మేధావులు, విశ్లేషకులు లేక చిత్తశుద్ధితో దీర్ఘకాల ప్రజలందరి బహుళ ప్రయోజనాలు ఆశించేవారు ఈ నివేదికకు సంబంధించి అన్ని విషయాలలో అన్ని కోణాల్లో అధ్యయనం చేయాలి. తద్వారా లోపాల కారకులపై తగు ఒత్తిడితో మార్పులకు నిష్పాక్షికంగా ప్రయత్నించాలి. తమతమ మేధోపర నిజాయితీని స్ఫటిక సాదృశ్యంగా బహిర్గతపరచాలి. కానీవాస్తవంలో జరుగుతున్నది ఇందుకు పూర్తిగా భిన్నం. ఈ కాగ్ రిపోర్టు లాంటి వాటికి సంబంధించిన విషయాలలో కొందరు మేధావులు వారికి ఇష్టమైన వారి విషయంలోఒకలా తమకు ఇష్టం లేనివారి విషయంలో మరొకలా వ్యాఖ్యానాలు చేయడం వారి వారి మేధస్సుకు మచ్చ. అసెంబ్లీలో ఎలాంటి చర్చలు లేకుండానే ఆమోదం పొందాయి అనేవారికి ఇవి ఇలాంటివి అనేకం పార్లమెంటుకు సంబంధించి జరిగినవి, జరుగుతున్నవి ఏమాత్రం పట్టవు. అలాగే అసెంబ్లీ బడ్జెట్‌లో అప్పులు వగైరాలు వెలుగెత్తి చాటే వారికి అదే కాగ్‌రిపోర్టు రాజధానికి సంబంధించిన లేవనెత్తిన ఏ అంశంపై ఎలాంటి ఊసు ఎత్తదు. కాగ్ స్పష్టపరిచిన వాటిలో ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన భూవిక్రయం ఒకటి. ఇందులో కీలకమైనది, ఒక స్పష్టమైన విధాన రాహిత్యంతో ఏకరీతి లేకుండా ఉండటం పేర్కొంది. ప్రభుత్వ సంస్థలు జాతీయ బ్యాంకులకు అత్యధిక రేట్లకు అమ్మినచోటనే ప్రైవేట్ సంస్థలకు అతి తక్కువ నామమాత్రపు ధరలకు ఇవ్వటం ఏ విధంగా సబబో వారికి తెలియాలి. ప్రైవేట్ అంటేనే లాభార్జన. రెండు జంట పదాలు. ఎవరు కాదననిది, కాదనలేనిది ఒకపక్క ప్రభుత్వ భూమిని ప్రభుత్వ సంస్థలకు అత్యధిక ధరలకు అమ్మడం ద్వారా అందరికి చెందిన ప్రజాప్రభుత్వాలే ప్రజా సంస్థలను పిండి వేస్తుంది ఈ రూపంలో. మరోపక్క అదేవిలువైన భూమిని ప్రైవేట్ వారికి పప్పుబెల్లాల్లాగా పంచుతుంది. వీటికి సంబంధించిన సమస్త వివరాలు అప్పుడు, ఇప్పుడు మీడియాలో వచ్చాయి. కానీ మన ఘనత వహించిన మేధావులకు ఇవి ఏవీపట్టవు. పట్టించుకోరు. ఇలాంటివి ఎన్నైనా వీటికి పాల్పడిన వారినినెత్తిన పెట్టుకుని, కొలుచుకుని సంస్థలకి, వ్యక్తులకు లోటు లేకుండా పరస్పర ప్రయోజనాలు కాపాడుకునే ప్రయత్నంలో ప్రస్తుత, దీర్ఘకాల, బహుళ ప్రజాప్రయోజనాలు హరించుకుపోతున్నాయి. ఇప్పటివారివే కాదు భవిష్యత్ తరాలకు చెందినవి కూడా. ప్రత్యర్థుల్ని వెనకేసుకు వచ్చే వారు ఇలాంటి విషయాల్లో ఏమీ తక్కువతినలేదు. వారికి రాజధానికి సంబంధించి ప్రస్తావించిన అంశాలు తప్ప ఇతరతరాలు ఏమి పట్టవు. పట్టించుకోరు. అచంచల స్వామిభక్తితో వీరికి గిట్టని వారికి చెందిన లోపాలను గోరంతలను కొండంతలుగా చూపించడం అయినవారి విషయంలో కొండంతలను గోరంతలుగా చూపడం వెన్నతోపెట్టిన విద్య. మచ్చుకి అది ప్రమాణాలు, నైతికత, అవినీతి, అసమర్థత, ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి, పార్టీల మార్పులు, పరిపాలన తీరు, చట్టసభల పనిచేసే తీరుతెన్నులు, బహిరంగ ప్రవర్తన, ధూషణ పోషణలో పదప్రయోగాలు, ఆరోపణలు, న్యాయ వ్యవస్థలు, వాటి తీర్పులు వగైరా లాంటివి అనేకం. వీరు తమ సర్వశక్తియుక్తులను ప్రజలు అందునా అట్టడుగు వారికోసం కాక తమకు ఇష్టమైన వారి కోసం ధారపోయడం వారి వారి నైతిక స్థాయికి నిదర్శనం. స్వప్రయోజనాలను ఆశించి ఏకపక్షంగా వ్యవహరించువారు సామాన్య ప్రజానీకానికి ఏవిధంగా ఏ రూపంలో ప్రాతినిధ్యం వహిస్తారు? రాగద్వేషాలకు అతీతంగా నిజమైన నైతిక విలువలతో, విషయపరంగా, బడుగు ప్రజల బాగోగులు పట్టించుకోని వారు ఎలాంటి ప్రజాస్వామ్యపు భాగస్వాములు కాగలరు? గతంలో ఢిల్లీలో 'థింక్ ట్యాంక్' అనేది ఉండేది. ఇందులో అన్ని రాజకీయ పక్షాలకు చెందిన మేధావులు,జిజ్ఞాసపరులు ఉండేవారు. వారు తరచుగా కాకుండా అప్పుడప్పుడు సమావేశం అయ్యేవారు. వారిలో పలువురు పేరెన్నికగల రాజకీయనాయకులు గాక పుస్తక ప్రియులు. మంచి చదువరులు, రచయితలు కూడా ఉండేవారు. అన్నింటికిమించి వారందరికీ ప్రజలపట్ల వారి శ్రేయస్సుపట్ల, వారివర్తమానం, భవిష్యత్తుపట్ల అపారమైన ఆసక్తి కలిగి ఉండి సమాజానికి ఏదో చేయాలని నిరంతరం తహతహలాడేవారు. ఈ ప్రయత్నంలో పరస్పర భావమార్పిడితో జ్ఞానతృష్ణ తీర్చుకునేవారు. పరిణిత వికాసం పొందేవారు. ఆ వికాస సారకాంతుల్ని వివిధ రూపాల్లో విధాన ప్రక్రియ భాగస్వామ్యంలో తమకు చెందిన కార్యాచరణలో అన్నిస్థాయిలకు అంశాలకి విస్తరింపచేసేవారు. అందుకోసం ఎల్లవేళలా తపన చెందేవారు. అలాంటి అత్యున్నత నిలువెత్తు నిజాయితీతో కూడిన మేలు కలయికలు లుప్తం అవ్వటమే ఇప్పటి అనేక అనర్థాలకు మూలకారణం. ఇలాంటివి మానవాళికి ఇప్పటికీ ఎప్పటికీ అత్యంత అవసరం. ●

# క్రికెట్ అభిమానులకు దసరా కానుక

**నాలుగు వికెట్ల తేడాతో ఇండియా గెలుపు - పట్టికలో మొదటి స్థానంలో ఇండియా ఆడిన ఐదు గెలిచిన టీం**



ప్రభాతవార్త నరసాపురం : టీమిండియా అత్యంత క్లిష్టమైన న్యూజిలాండ్ టీం పై గెలిచి సత్తా చాటింది .ఓ దశలో ఆశలు వదులుకున్న అభిమానులకు కోహ్లీ తనదైన ఆటతీరుతో దాదాపు సెంచరీ చేసి ఇండియాను గట్టుకు చేర్చారు. 95 పరుగులు అందించి గెలుపు హారాన్ని వేశాడు. దుర్గాష్టమి రోజున విజయదశమి కానుకగా టీమిండియా జట్టు క్రికెట్ అభిమానులకు నోరు తీపి చేశారు. న్యూజిలాండ్ పై గెలుపు అసాధ్యం అనుకున్న సమయంలో ఆడిన ఐదు ఆటలు కూడా విజయ దంకా మ్రోగించి వరల్డ్ కప్ పట్టికలో మొదటి స్థానాన్ని పదిల పరుచుకున్నారు. గుడ్ సండే గా నిలిపారు .ధర్మశాల స్టేడియం అభిమానులతో కేరింతల కుడితే క్రికెట్ అభిమానులు ఇళ్లలో కూర్చుని టీవీల ముందు కేరింతలు కొట్టారు .నాలుగు వికెట్ల తేడాతో టీమిండియా విజయం సాధించింది.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త




## తణుకులో మరో విషాదం -గోదాట్లో శవాలు రాకుండానే సముద్రం లో మరో కుటుంబం బలి

**ఇరువురికి భీమవరం ఆస్పత్రిలో చికిత్స పండుగ రోజుల్లో నైనా పేరుపాలెం బీచ్ మూసేయాలి**

## పేరుపాలెం బీచ్ వద్ద ముగ్గురు గల్లంతు





అత్తిలి - అక్టోబర్ 22( ప్రభాత వార్త ):పేరుపాలెం బీచ్ సముద్ర స్నానానికి వెళ్లి ముగ్గురు గల్లంతయ్యారు. . తణుకు కు చెందిన సుమారు పది మంది ఆదివారం పేరుపాలెం బీచ్ కు వెళ్లారు. వీరిలో ఐదుగురు సముద్ర స్నానానికి దిగి గల్లంతు కాగా ఇద్దరిని రక్షించి ఆసుపత్రికి తరలించారు.ఓంకార్ అపార్ట్మెంట్ కు చెందిన గొరస సావిత్రి (35),రాజేశ్వరి పుంతకు చెందిన అనుపోజు వసంత కుమార్ (18), అనుపోజు రఘువర్మ (26) గల్లంతయ్యారు వీరి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు గా భావిస్తున్నారు.




## దుర్గా దేవిగా విజయ ఛాముండేశ్వరీ దేవి

అత్తిలి - అక్టోబర్ 22( ప్రభాత వార్త ):అత్తిలి లో గల స్వయంభు విజయ చాముండేశ్వరి దేవి ఆలయం లో దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారు దుర్గా దేవి గా అలంకరణ లో దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త కందుల సత్యనారాయణ నేతృత్వంలో ఆలయ అర్చకులు కలగ కృష్ణవంశీ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ అర్చనలు నిర్వహించారు.టీటీడీ కల్యాణ మండపం వద్ద గల కనకదుర్గమ్మ అమ్మవారు దుర్గా దేవి గా అలంకరణ లో దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త కాకర్ల త్రిమూర్తులు , అర్చకుడు నాగ సురేష్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు జరిపారు . ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమయారాధన జరిపారు. రామన్న పేటలో గల ఐశ్వర్య దుర్గ అమ్మవారి ఆలయంలో భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు . సాయంత్రం కుంకుమ పూజలు నిర్వహించారు.



## భవానీల అన్నసమారాధనలో పాల్గొన్న మంత్రి కారుమూరి

.అత్తిలి - అక్టోబర్ 22 (ప్రభాత వార్త ): తణుకు మండలం పైడిపర్రు గ్రామంలో గల బాల వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో భవానీల చే నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు .ఆలయ కమిటీ వారు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .స్వామి వారిని దర్శించుకున్నారు .మంత్రి స్వయంగా భవానీలకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. మంత్రి వెంట వైసీపీ నాయకులు పాల్గొన్నారు .















## వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం



ఆగిరిపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త :మండల పరిధిలోని వడ్లమాను గ్రామంలో దుర్గాష్టమి పురస్కరించుకొని ఆదివారం ఉదయం నుండి శ్రీ కనకదుర్గ ఆలయం వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు పాలు పొంగళ్ళు నిర్వహించారు. మధ్యాహ్నం 11 గంటలకు అన్న ప్రసాద వితరణ అనంతరం కనకదుర్గ అమ్మవారి గ్రామోత్సవము అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి ఎల్ ఎస్ నాగరాజు గ్రామ సర్పంచ్ జల సూత్రం లక్ష్మీ కుమారి, ఎంపీటీసీ రాణి మేకల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ జె. వంశీకృష్ణ, గ్రామ ప్రముఖులు జె. కృష్ణమూర్తి, కుప్పాలనాగరాజు, జలసూత్రం రాంబాబు వెంకటనారాయణ చెన్నయ్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆగిరిపల్లి కనకదుర్గ ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు చండీ హెూమములు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల సంఖ్యలో పాల్గొన్నారు.

























## అమ్మవార్లను దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అక్టోబర్ 22 ప్రభాతవార్త : పట్టణంలోని త్యాగరాజ భవనం లో జరుగుతున్న శ్రీ మాత వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దసరా మహోత్సవంలో భాగంగా అమ్మవారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శనివారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయానికి వచ్చిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం రెండో పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ జగన్మాత కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయానికి వచ్చిన ఆయనకు పెయింటర్



అసోసియేషన్ ఘనంగా స్వాగతం పలికారు.

## పమ్మి నాగేంద్ర శర్మకు ప్రతిష్టత్మక అవార్డు



భీమవరం, అక్టోబర్ 22 ప్రభాతవార్త : న్యాయవిద్యలో దేశంలోనే చాలా ప్రాముఖ్యత కలిగిన అవార్డుకు చెన్నైలోని హిందూస్థాన్ స్కూల్ ఆఫ్ లా ఎంపిక కాగా, దానికి డీన్ గా వ్యవహరిస్తున్న భీమవరం పట్టణానికి చెందిన ప్రొఫెసర్ పీవీ నాగేంద్రశర్మ అందుకున్నారు. ఏలూరు సీఆర్ రెడ్డి లా కళాశాల, కురుక్షేత్ర యూనివర్సిటీల్లో విద్యనభ్యసించిన ఈయన గత మూడు దశాబ్దాలుగా న్యాయ విద్య అధ్యాపకుడిగాను, వివిధ హోదాల్లోనూ పనిచేశారు. తాజాగా అసోసియేటెడ్ ఆఫ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచమ్) చెన్నైలోని హిందూస్థాన్ స్కూల్ ఆఫ్ లాను బెస్ట్ అప్కమింగ్ లా కాలేజీగా గుర్తించారు. దీనికి నాగేంద్రశర్మ డీన్ హోదాలో కొనసాగుతున్నారు. ఈనెల 20న ఢిల్లీలో జరిగిన భారత్ లీగల్ కాన్క్లేవ్– 2023లో భీమవరం పట్టణానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ పమ్మి వెంకట నాగేంద్రశర్మ కేంద్ర న్యాయ శాఖామంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు

## పోలీసులకు అందరూ సమానమే




భీమవరం అక్టోబర్ 22 ప్రభాతవార్త :పోలీసులకు ఎవరిపైనా కక్ష ఉండదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితుల్లో కొంచెం కఠినంగా వ్యవహరిస్తారని భీమవరం వన్ టౌన్ సిఐ ఆడబాల శ్రీనివాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక , పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించారు. సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసులు ఎప్పుడు యుద్ధానికి కూడా సిద్ధంగా ఉంటారని, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ట్రాఫిక్ సిఐ దాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణంలో పోలీసు అధికారుల ఆదేశాల ప్రకారం ర్యాలీ, విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నామని, ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిఎన్నార్ కళాశాల ఎన్ సీసీ ఆఫీసర్ ఏ వీరయ్య, పి అమూల్య రావు, జిల్లా టైలర్స్ అసోసియేషన్ నాయకుల ఎన్ కోటేశ్వరరావు, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు యింటి సత్యనారాయణ, పంపన గోపి, చైతన్య ఆటో యూనియన్ అధ్యక్షుడు కడలి హరిబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల్లో
### రంగాపురంలో కేకును కట్ చేసిన మండల నాయకులు.

లింగపాలెం ప్రభాకర్ అక్టోబర్ 22: రు ఎంపీ కోటగిరి శ్రీధర్ జన్మదిన వేడుకలకు లింగపాలెం మండలం రంగాపురం లో కేక్ కట్ చేసి, బైక్ ర్యాలీ కి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ ఛైర్మన్, దయల. నవీన్ బాబు లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ డైరెక్టర్ సొంగా సందీప్ , మండల పార్టీ అధ్యక్షులు కొఠారి మోహన్ , జడ్పిటిసి వడ్లని హరినాధ రాజు మండలం నాయకులు,,ఎంపీటీసీ లు,సర్పంచ్ లు, సొసైటీ ప్రెసిడెంట్ లు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహా పాదయాత్రకు తరలి వెళ్లడం జరిగింది.



## పాలకులకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కొమరం భీమ్ జల్... జంగిల్... జమీన్ నినాదంతో నిజాం ,పాలకులకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేయడం ఫలితంగా అనేకహక్కులు సాధించడం జరిగిందని ఆదివాసి జేఏసీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కామవరపుకోట మండలం కేఆర్.పురం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్, ఎస్ఆర్.శంకరన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కొందరికీ పదవులు వల్ల గుర్తింపు లభిస్తుందన్నారు. రెండవ కోవకు చెందిన ఎస్ఆర్.శంకరన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో దళిత, ఆదివాసీల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధికి బాటలు వేసే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఆదివాసీల బతుకుల్లో వెలుగు నింపిన ఆ మహానుభావులకు ప్రతీ ఒక్కరూ రుణపడి ఉండాలన్నారు.వారి త్యాగాల నుంచి స్ఫూర్తిని పొంది ఆదివాసీల హక్కులను కాపాడుకోవడానికి సంసిద్ధులుగా ఉండాలని వక్తలు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఐక్యకార్యాచరణ కమిటి గౌరవ సలహాదారులు కొవ్వాసి శ్రీనివాసరావు, ఏటీఏ గౌరవాధ్యక్షుడు తెల్లం రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేరుపాలెం బీచ్ లో స్నానానికి వెళ్లి ముగ్గురు గల్లంతు

మొగల్తూరు అక్టోబర్ 22 ప్రభావతవార్త: గత నెలలో మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధి ఆకన వారి తోట గ్రామంలో విషాదం మరవక ముందే తణుకు పట్టణం బొమ్మలు వీధికి చెందిన సుమారు పదిమంది ఆదివారం సెలవు దినం కావడంతో మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ కు వెళ్లారు అందులో ఐదుగురు సముద్ర స్నానం చేస్తుండగా అలలు ఒక్కసారి తాకడంతో ఐదుగురు గల్లంతు కాగా అందులో ఇద్దర్నీ స్థానికులు రక్షించి నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారి పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు మిగతా ముగ్గురు గల్లంతయ్యారు వారి వివరాలు ఇలా ఉన్నాయి గొరసా సావిత్రి (35) అనుపోజు వసంత కుమార్(18) అను పోజు రఘువర్మ(26) గల్లంతయ్యారు వీరి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు పోలీసు వివరాలు ఇలా ఉన్నాయి రెండు మృత దేహాలు లభ్యమయ్యాయి అని మిగతా మృతదేహం కోసం గాలిస్తున్నామని రెండు మృతదేహాలను నరసాపురం పోస్టుమార్టం



నిమిత్తం పంపుతున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎం వీరబాబు తెలిపారు

## ర్యాలీగా భారీగా బయలుదేరిన వైపాక నాయకులు.



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 22: వైకాపా అధ్యక్షుడు కొఠారి మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలురంగాపురం సొసైటీ అధ్యక్షుడు రెడ్డిన శ్రీనివాస్ ఇంటి వద్ద కేక్ కట్టిగ్ చేసిన నాయకులు... అనంతరం ర్యాలీగా కామవరపుకోటకు భారీగా బయలుదేరిన పైకాపా నాయకులు...అక్కడి నుంచి ద్వారకాతిరుమలకు పాదయాత్రలో పాల్గొన్నారు..

## ధ్యానం సర్వరోగనివారిణి



పెనుమంట్ర, అక్టోబర్–22, ప్రభాతవార్త: ధ్యానం సర్వరోగనివారిణి అని సీనియర్ పిరమిడ్ మాస్టర్ యం.శివశంకరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం పెనుమంట్ర గ్రామంలో భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు శ్రీమతి సాయిగీతచే నిర్మించిన జగద్గురువు డా.బ్రహ్మర్షి పితామహ పత్రిజీ పిరమిడ్ ధ్యాన మందిరం వద్ద విజయవాడకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ యం.శివశంకరరావు ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధ్యానంతో పాటు స్వాధ్యాయం, సజ్జన సాంగత్యం అభ్యాసం చేయాలన్నారు. ధ్యానం ద్వారా ఇంగిత జ్ఞానంతో పాటు మిత్రత్వం ఏర్పడుతుందని అన్నారు. మిమ్ములను మీరు తెలుసుకోవాలంటే మీ లోపలకి మీరు ప్రయాణించాలని అన్నారు. చక్కని గీతాలాపనతో గంటసేపు అందరితో సామూహిక ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్స్ కె.వి.డి.ప్రసాద్, నాగరాజు, మధు, సతీష్, ప్రసాద్,సాయిగీత,లక్ష్మి, మౌనిక, రమా, మంగతాయారు, భ్రమరాంబ, సత్యవతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరులో టిడిపి కార్యకర్తలపై దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి



పెనుమంట్ర, అక్టోబర్–22, ప్రభాతవార్త: టిడిపి కార్యకర్తలపై దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని టీడీపీ దేవాంగ బిసి సాధికారిక సమితి పార్లమెంటరి కన్వీనర్ రొబ్బి భాస్కర రావు అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని మార్టేరు లో మాట్లాడుతూ పుంగనూరులో తెలుగుదేశం కార్యకర్తలపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైకాపా అనుచర వర్గం చేసిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయినంత మాత్రాన ఆ నియోజకవర్గ అంతా ఆయన అడ్డా అయిపోతుందా? అని ప్రశ్నించారు. ఈ సంస్కృతి ఎక్కడికి దారితీస్తుందని, జీవితంలో గెలుపు, ఓ టములు సహజం అన్నారు. అలాగే ఒక నియోజకవర్గంలో ఆయనకి నచ్చిన వారే కాదు ఆయన్ని వ్యతిరేకించే వాళ్ళు కూడా ఉంటారని, ఇది నా అడ్డా అని చెప్పడానికి,, ఎవరు కల్పించారని అన్నారు. ఇప్పట్లో నలుగురు బిడ్డలు ఉన్న ఇంటిని తండ్రి అడ్డా అని చెబితే, బిడ్డలే నడ్డి విరగగొడుతున్నారని అన్నారు. అలాంటిది ఒక నియోజకవర్గాన్ని అడ్డా అంటే,, ఎవరు ఒప్పుకుంటున్నారని అన్నారు. చేజారి పోతున్న మన విలువల్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. మన బ్రతుకులు మరీ దారుణ పరిస్థితిలోకి పోకుండా ఉండాలంటే దారులు మనమే వెతకాలని అన్నారు. అధికారం అనేది తెలుగుదేశం పార్టీకి కొత్త ఏమీ కాదు, 14 సంవత్సరాల అధికారంలో ఏ రోజు కూడా ఏ నాయకుడు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు.

## రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ ప్రోగ్రాం



నిడదవోలు అక్టోబర్ 22 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో స్థానిక నర్సింగ్ స్కూల్ విద్యార్థులతో కలిసి కమ్యూనిటీ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించారు. పట్టణంలో పలు వార్డులలో ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత, వ్యాధులను బారిన పడకుండా ఉండుటకు అవసరమైన జాగ్రత్తలు, వ్యాధినిరోధక టీకాలు ఆవశ్యకత, హ్యాండ్ వాష్, వంటి కార్యక్రమాల ఆవశ్యకతను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు,గోపిరెడ్డి శ్రీనివాస్, గాజుల రంగారావు, కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్, పోన్న సుబ్రహ్మణ్యం ,కాళ్ళ రాంబాబు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## భవానీలతో కిటకిటలాడిన మద్ది దేవాలయం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దర్శనార్థం ఆదివారం చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఆలయం చుట్టూ భక్తులు 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులు తీర్చుకున&ఆనరు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తర పూజలు, అన్నప్రాసనలు, వాహన పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించారు. దేవీ నవరాత్రులలో భాగంగా విజయవాడలో అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో శ్రీమద్ది ఆంజనేయస్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భవానీలు విచ్చేశారు. సుమారు వెయ్యి మంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వినియోగం చేశారు. భక్తులకు



ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావుల పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.


## జంగారెడ్డిగూడెంలో దసరా శరన్నవరాత్రుల సంబరాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో దసరా శరన్నవరాత్రుల సంబరాలు సందర్భంగా ఎనిమిదవ రోజు ఆదివారం స్థానిక గంగానమ్మ, నూకాలమ్మ వారి ఆలయాల్లో ఘనంగా పూజా కార్యక్రమాలు, సంబరాలు జరిగాయి. ఈ దేవాలయాల్లోని అమ్మవార్లను అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి దర్శించుకున్నారు.

**శ్రీగంగానమ్మ ఆలయంలో...:**

జంగారెడ్డిగూడెం పట్టణ దేవత శ్రీగంగానమ్మ వారు మహిషాసురమర్ధని అలంకారంలో వేకువ జాము నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన ఆలయంలో జరిగిన కుంకుమార్చనలో దేవక రామకృష్ణచ, సాయి, చిన్ని నాగేశ్వరరావు, కొంకిమళ్ళ శేఖర్, ఎ.సత్యనారాయణ దంపతులు పూజలు జరిపించారు. ప్రసాద వితరణ ఉదయం కాకాని శ్రీహరిరావు –రాజ్యలక్ష్మి దంపతులు, సాయంత్రం ప్రసాదం న్యూ రవి స్వీట్స్ అప్పారావు –నాగలక్ష్మి దంపతులు అందజేశారు. లలిత సహస్రనామ పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అమ్మవారికి మహిషాసురమర్ధని దేవీ అలంకారానికి స్థానిక ప్రముఖులు కాకాని శ్రీహరిరావు, రాజ్యలక్ష్మి దంపతులు



చీర, సారెను సమర్పించారు. అలాగే, సాయంత్రం మహాకాళికాదేవి అలంకారానికి దామోదర క్లాత్ షోరూమ్ వారు చీరను సమర్పించారు. సాయంత్రం అమ్మవారు భక్తులకు మహాకాళికాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

**శ్రీదుర్గాదేవిగా నూకాలమ్మ దర్శనం :**

జంగారెడ్డిగూడెం ఇలవేల్పు శ్రీనూకాలమ్మ వారు దుర్గాష్టమిని పురస్కరించుకుని శ్రీదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) సారత్యంలో ఆలయ కమిటి, శ్రీనూకాంబిక సేవా బృందం సభ్యులు ఆధ్వర్యంలో ప్రధానార్చకులు యర్రమిల్లి మనోజ్ శర్మ 108 మంది దంపతులచే విశేష శ్రీచక్ర నవావరణార్చన, లలిత సహస్ర నామ కుంకుమార్చన వేదోక్తంగా జరిగింది. ఆధ్యాత్మిక వేత్త కనుపర్తి లక్ష్మీనరసింహ ధనకుమార్ శ్రీచక్రవైభవంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. పి.భవానీప్రసాద్ – జ్యోతి, వగ్వాల పుల్లారావు, వేంకట నరసింహరాజు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం సాయిభజన మండలి, కంద్రికగూడెం వారిచే భజన కాలక్షేమం జరిగింది. కాగా, సోమవారం విజయదశమిని పురస్కరించుకుని శ్రీరాజరాజేశ్వరి దేవీగా నూకాలమ్మ వారు దివ్యదర్శనం ఉదయం 6.30 గంటలకు ఉంటుందని, సాయంత్రం 7 గంటలకు శమీ పూజ, అమ్మవారికి ఊంజల్ సేవల జరుగుతాయని ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ తెలిపారు.

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో పోటెత్తిన భక్తులు
### కుంకుమ పూజలో పాల్గొన్న 469 మంది దంపతులు

నిడదవోలు అక్టోబర్ 22 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రులు 8వ రోజు 469 మంది దంపతులచే సామూహిక కుంకుమ పూజపూజ ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు అమ్మవారి ని స్వర్ణ ఆభరణాలు ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఫౌండర్ అండ్ ఫ్యామిలీ మెంబర్ చైర్మన్ దేవులపల్లి రవిశంకర్, కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, ఐనీడి వెంకటకృష్ణ, మిద్దె శ్రీను, రేలంగి మారుతి శివ భాస్కర్ రావు, బోనేపల్లి ఉమాదేవి, , ప్రధా ప్రధాన అర్చకులు శివకోటి అప్పారావు శర్మ తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో



పట్టణ ప్రముఖులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎనిమిదవ రోజు ఆదివారం ఆదాయం ప్రత్యేక కుంకుమ పూజ ద్వారా 93,800 ప్రత్యేక దర్శనం ద్వారా 87, అన్నదాన ఆదాయం 40, 335 ప్రసాదాల అమ్మకం ద్వారా 60,760 రూపాయలు ఇతర టిక్కెట్ల అమ్మకం ద్వారా 78, 012 మొత్తం 360547 రూపాయలు ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణ అధికారి పల్లా నీలకంఠం తెలిపారు.

## ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్ జన్మదినోత్సవ వేడుక


జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబు జన్మదినోత్సవ వేడుక ఆదివారం జరిగింది. జంగారెడ్డిగూడెం నుంచి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్, ఎమ్పీటీసీ, సర్పంచ్‌లు కామవరపుకోట తరలివెళ్ళారు. జంగారెడ్డిగూడెం నుంచిపలువురు ర్యాలీగా తరలివెళ్ళాఋ. కామవరపుకోటలో ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, మాజీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, వైసీపీ సీనియర్ నాయకుడు మండవల్లి విజయసారధి, వివిఎస్.రామారావు (డెకనాట్ రాంబాబు), మేడవరపు విద్యాసాగర్, జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, రాఘవరాజు ఆదివిష్ణు, బుడేకుల పాపారావు, కనికళ్ళ ప్రసాద్, వైసీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ కఠారి సీతారాంబాబు,



వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కఠారి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుడేకుల పాపారావు ఎం.పీ శ్రీధర్‌బాబుకు మద్ది ఆంజనేయస్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. కామవరపుకోట నుంచి ద్వారకాతిరుమల వరకు జరిగే మహాపాదయాత్రలో పట్టణం నుంచి అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని నూతన మున్సిపల్ కార్యాలయం సమీపంలో కొలువై ఉన్న శ్రీముత్యాలమ్మ వారిని శరన్నవరాత్ర ఉత్సవాలు ఎనిమిదవ రోజైన ఆదివారం శ్రీదుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ –పద్మకుమారి దంపతులతో కూడిన ఆలయ కమిటి సంయుక్తంగా చేపట్టిన శరన్నవరాత్ర వేడుకలు ఆలయ ప్రధానార్చకులు మిర్తిపాటి విశ్వనాథ శ్రీనివాస వర్మ, తంగిరాల బాలాజీ శర్మ సారథ్యంలో కోటి లింగ మహా శైవక్షేత్ర శైవాగమ అర్చకులు బొడ్డు సత్యనారాయణ గుప్తా పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి. 11 కిలోల డ్రైఫ్రూట్స్ లడ్డూను శ్రీభక్తాంజనేయ స్వీట్స్ అధినేత గుబ్బల రాంబాబు అందజేశారు. ఆధ్యాత్మికవేత్త కనుపర్తి లక్ష్మీనరసింహ ధనకుమార్ –



దుర్గాదేవి అవతారం గురించి వివరించారు. కాగా, సోమవారం ఉదయం మహిషాసురమర్ధనిగా, సాయంత్రం శ్రీరాజరాజేశ్వరిగా ముత్యాలమ్మ వారి పల్లకీ సేవ వైభవోపేతంగా జరుగుతుందని ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ భక్తులను ఆహ్వానించారు.

వాసవి మాత ఆలయంలో...:

వాసవీ మాత ఆలయంలో వాసవీ కన్యకాపరమేశ్వరి వారు ఆదివారం దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణానికి చెందిన వాసవి సాయినగేష్, వెంకటవరలక్ష్మి, కొంకిమళ్ళ శేఖర్, ఉషారాణి, వనపర్తి అప్పలశ్రీనివాసరావు, రమాదేవి దంపతులు పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారని ఉత్సవ కమిటి చైర్మన్ తడికమళ్ళ రామవతారం తెలిపారు.

## ప్రతీ ఎకరాకు సాగునీరందించాలి

బుట్టాయగూడెం, అక్టోబరు 22, ప్రభాతవార్త : రైతులకు సాగునీరందించేలా చర్యలు చేపట్టాలని కేఆర్.పురం ఐటీడీఏ పీవో ఎం.సూర్యతేజ అధికారులను ఆదేశించారు. బుట్టాయగూడెం మండలంలోని దొరమామిడి వద్ద గల జల్లేరు జలాశయంలోని నీటి మట్టాన్ని, పంపులను ఆయన పరిశీలించారు. డ్యామ్‌కు సంబంధించిన వివరాలను ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో సూర్యతేజ మాట్లాడుతూ రైతులకు సాగు నీటి విసయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ఏ ఒక్క రైతు సాగునీటి కోసం ఇబ్బంది పడకూడదని ఆయన సూచించారు. ఎమ్పీటీసీ సభ్యులు గోవిందరాజులు రైతులకు సంబంధించి విషయాలను పీవో సూర్యతేజ దృష్టికి తీసుకొచ్చారు. పీవో సూర్యతేజ ప్రధాన పంట కాలువలకు సాగునీరు సరఫరా చేసేస్లూయిజ్ గేటు పనిచేయడం లేదని తెలుసుకున్న ఆయన వెంటనే దాని నిర్వహణను మెరుగుపర్చాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఈఈ రాంబాబు, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి, ఆక్వా, సాగుకు నీటికొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాం :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం అక్టోబర్ 22 ప్రభాతవార్త :జిల్లాలో వరి, చేపల సాగుకు నీటి కొరత లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, రైతుల ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో సుమారు 1.87 లక్షల ఎకరాల్లో వరి సాగు, 1.05 లక్షల ఎకరాల్లో చేపల సాగు జరుగుచున్నదన్నారు. ఈనెల 20 తేదీ శుక్రవారం జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో సాగునీటి పై చర్చించడం జరిగిందని, సమావేశం దృష్టికి వచ్చిన సాగునీటి అంశంపై వెంటనే సంబంధిత శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 20 మండలాల్లోనీ 290 గ్రామాలలో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసేందుకు రెవిన్యూ, వ్యవసాయం, మత్స్య, ఇరిగేషన్, ఎంపీడీవోలతో టీం ను ఏర్పాటు చేసి పరిశీలించడం జరిగిందన్నారు. వారు అందజేసిన నివేదిక ప్రకారం 262 గ్రామాలలో సాగునీటి కొరతలేదని, ఆకివీడు, పాలకోడేరు, వీరవాసరం, కాళ్ళ, అత్తిలి, పాలకొల్లు, ఆచంట, మొగల్తూరు, నరసాపురం, యలమంచిలి, పెనుమంట్ర మండలాల్లోనీ 24 గ్రామాల్లో సాగునీటి లోటుగా ఉందని, అలాగే పాలకోడేరు, పోడూరు మండలాల్లోనీ రెండేసి గ్రామాల్లో చొప్పున మొత్తం నాలుగు గ్రామాల్లో నీటి కొరత ఉన్నట్లు నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో సాగునీటి సరఫరా ఇబ్బందులను తొలగించడానికి కర్ర నాచు, గుర్రపుడెక్క తొలగింపు, కొన్ని గ్రామాల్లో నీటి విడుదల పెంపుదల చేపట్టాలని ఆయా మండలాల్లో సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టేందుకు ఆదేశించడం జరిగిందన్నరు. సాగునీటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు యుద్ధ ప్రాతిపదికను తీసుకోవడం జరుగుచున్నదని, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు

## రచ్చబండ తీర్పులకు చట్టబద్దత కల్పించుకోవాలి

అత్తిలి – అక్టోబర్ 22( ప్రభాత వార్త ):రచ్చబండ తీర్పులకు చట్ట భద్రత కల్పించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ న్యాయవాది కామన మునిస్వామి అన్నారు. తణుకులో విజ్ఞాన కేంద్రంలో ఉచిత న్యాయ సలహా లు ప్రజలకు ఇచ్చారు. . ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ గ్రామాల్లో రచ్చబండల దగ్గర పెద్దలు చేసి న రాజీలన్నిటికీ లోక్ అదాల ద్వారా చట్టబద్రత కల్పించుకోవాలని అన్నారు . సిరాస్తి కలిగి ఉన్న వ్యక్తి ప్రాణభయం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలని దీనివలన ఎవరైతే భయపెడుతున్నారో ఆ వ్యక్తులను పోలీసు అధికారులు పిలిపించి విచారణ జరిపి ఆ వ్యక్తికి ఎటువంటి ప్రాణహాని ఉ ండకుండా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు.




## నరసాపురంలో దసరా వేడుకలు

ప్రభాతవార్త నరసాపురం



## గల్లంతైన సంఘటనలో మృతదేహాలు లభ్యం





అత్తిలి – అక్టోబర్ 22( ప్రభాత వార్త ):విహారయాత్ర పేరుతో తణుకు నుంచి యానం వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో తాళ్లరేవు మండలం గోపులంక వద్ద గోదావరిలో దిగి నలుగురు యువకులు గల్లంతు అయిన ఘటనలో మృతదేహాలను ఆదివారం ఉదయం గుర్తించారు. తణుకు పట్టణానికి చెందిన ఏడుగురు యువకులు విహారయాత్ర పేరుతో శనివారం వెళ్లగా ప్రమాదం బారిన పడ్డారు. ముద్దన ఫణీంద్ర, పెండ్యాల బాలాజీ మృతదేహాలను వెలికి తీశారు. సాయంత్రానికి మిగిలిన మృతదేహాలు కూడా లభ్యమయ్యాయి .





## నీటిఎద్దడి ప్రాతాలలో పర్యటించిన జిల్లా అధికారి .

అత్తిలి –అక్టోబర్ 22(ప్రభాత వార్త ):అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలో జిల్లా వ్యవసాయాధికారి జెడ్ వెంకటేశ్వరరావు పర్యటించారు .రైతులు గత 10 రోజుల నుంచి నీటి ఎద్దడి ఉన్నదని ప్రస్తుతానికి నీరు తక్కువగా వస్తున్నదని తెలియజేసారు. సాగునీటి శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ తో మాట్లాడి ఇంకో రెండు రోజులు వంతు ఇప్పించడం జరుగుతుందని తెలియజేసారు.

## గన్నవరంలో జనసేన జనభేరి పాదయాత్ర

మండవల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త) కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు సిపి బివి రావు జనసేన జనభేరి కార్యక్రమంలో భాగంగా మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. గ్రామంలో ముందుగా ఈ దోపిడీ రాజ్యం పోవాలి మళ్లీహా అంబేద్కర్ రాజ్యం రావాలి అనే నినాదం తో ..జనభేరి పాదయాత్ర గ్రామంలో ప్రారంభించి ముందుగా మహనీయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.హా ఈ సందర్భంగా జనసేన నాయకులు బి వి రావు గారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకి తూట్లు పొడుస్తూ ఈహా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలిస్తున్నది అన్న సంగతి ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ రౌడీ రాజ్యం పోవాలి మళ్లీ అంబేద్కర్ రాజ్యాంగం రావాలంటే, తిరిగి మళ్లీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మనం స్థాపించాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలన్నారు. గన్నవరం గ్రామంలో చాలా సమస్యలు ఉన్నవని త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య,అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ రాకపోవడం ఇలా అనేక సమస్యలు ఉన్నాయని ప్రజలు బీవీ రావుకి తెలిపారు. ఈ గ్రామంలో ఉన్న మేజర్ సమస్య హరిజనవాడలోహా స్మశాన వాటికకు వెళ్లడానికి దారి లేదని, ఎవరన్నా చనిపోతే శవాన్ని కూడా తీసుకు వెళ్ళలేని పరిస్థితి ఇక్కడ ఉ న్నదని గ్రామస్తుల తెలిపారు.స్థానికులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోకపోవడం చాలా దారుణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు పోకల కృష్ణ , నియోజకవర్గ సీనియర్ నాయకులు కోట విప్లవ వరప్రసాద్ , తణుకుల రవితేజ, కైకలూరు నియోజకవర్గం యాదవ సంక్షేమ సంఘ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు మరియు విజయకృష్ణ ఎంటర్ప్రైజెస్ అధినేత నాగన బోయిన విజయకుమార్, అరిగెల వెంకట్, భోగాది సతీష్, వరద నాగబాబు , జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను కండిస్తు టీడీపీ - జనసేన ఆధ్వర్యంలో మేము సైతం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: మండలంలోని కోడిగుడెం, సిహెచ్ పోతేపల్లి పంచాయతీలలో నారా చంద్రబాబు నాయుడు అరెస్టులు నిరసిస్తూ ఈ రెండు పంచాయతీలలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు గంటా బాబ్జి, కొత్తపల్లి సుబ్బారావు, కూనపాము రామారావు, ముత్తింటి ప్రసాద్,నిట్టా వెంకటేశ్వరరావు, మానుకొండ బాలు,కొక్కిరిపాటి శ్రీను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంటా బాబ్జి, దేవరపల్లి మండల మాజీ జడ్పిటిసి కోయిలమూడి సుధారాణి చినబాబు,నల్లజర్ల మండల మాజీ జెడ్పిటిసి కొరారు అనంతలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరి వెంకటరమణ, మల్లిపూడి కృష్ణా రావు,గుదే వెంకట సుబ్బారావు, ఉండవల్లి శ్రీను,తుంపెల్ల దుర్గా శ్రీనివాస్, కొలుకులూరి రవికుమార్, ఉప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శ్రేయస్సు కొరకు మహిళలు కలశాల ఊరేగింపు





మండవల్లి అక్టోబర్ 22 (ప్రభాతవార్త) మండవల్లి రైల్వే స్టేషన్ రోడ్లోని శ్రీ కోదండ రామాలయంలో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నందు దసరా మహోత్సవాలలో భాగంగా గ్రామ శ్రేయస్సు కొరకు గ్రామంలోని మహిళలంతా కలిసి కలశాలు ఎత్తుకుని ఊరేగింపుగా తరలి వెళ్లారు. ప్రధమంగా ఆలయ అర్చకులు చాగంటి శ్రీనివాసాచార్యులు, కోసూరి శేషులు మహిళలచే కలశ పూజ చేయించారు.అదేవిధంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనం ఇవ్వగా గ్రామస్తులు బొర్రా నాగార్జున లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ పురవీధుల నందు కలశాలు ఎత్తుకుని జై భవాని జై జై భవాని అంటూ అమ్మవారి నామస్మరణతో మహిళలు తరలి వెళ్ళగా భక్తులు పసుపు నీళ్లు వారపోసి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయం వద్ద శ్రీ కోదండ రామాలయం అభివృద్ధి కమిటీ 100 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ముళ్ళపూడి సత్తిబాబు, కరేటి చిరంజీవి రామకృష్ణ(నాని),గుబిలి ప్రసాద్, కరేటి చంటి, అగొల్లు గోవింద్, జొన్న ఫణి,పవన్, కనకారావు,నాగార్జున ,మనోజ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా చిన్న వెంకన్న ఆలయానికి చేరుకున్న ఎంపీ కోటగిరి శ్రీధర్



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆలయానికి ఆదివారం ఉదయం ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ పుట్టిన రోజు పురస్కరించుకుని కామవరపుకోట నుండి చిన్న వెంకన్న ఆలయం వరకు పదివేల మంది కార్యకర్తలతో పాదయాత్రగా చేరుకున్నారు. పాదయాత్రలో ప్రతి గ్రామం నందు స్వాగతం పలికారు. కొండపైన మాధవ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన వేదికపై డిప్యూటీ సీఎం ఆళ్ల నాని స్థానిక శాసనసభ్యులు తలారి వెంకట్రావు గుంటూరు శాసనసభ్యులు ఉప్పాల వాసు బాబు నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతీప్ అప్పారావు, జిల్లా జడ్పిటిసి చైర్మన్ గంటా పద్మశ్రీ అందరి సమక్షంలో కేక్ ని కట్ చేసి పుట్టినరోజు వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఫైనాన్షియల్ డైరెక్టర్ చెలికాని రాజబాబు,జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్, మండల కన్వీనర్ ప్రతాపనేని శ్రీనివాసరావు, మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరావు,అచ్యుత జగన్మోహిని ఏసుబాబు,సర్పంచ్ కుంట స్వర్ణలత సతీష్, ఇమ్మడి నాగేశ్వరావు (నాగు) వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అత్తిలి లో బాబుతో నేను కార్యక్రమం

అత్తిలి – అక్టోబర్ 22( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనాలా ఆదినారాయణ పార్టీ నాయకులతో కలిసి అత్తిలి మండలం అత్తిలి గ్రామంలో గాంధీనగర్ లో“బాబుతో నేను” కరపత్రాలను పంచుతూ స్కిల్ డెవలప్మెంట్ లోని నిజనిజాలను వివరిస్తూ బాబు కి మద్దతు తెలియచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆనాల ఆదినారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని రాజకీయ కక్షతో ఎటువంటి ఆధారాలు లేకుండా జైల్లో పెట్టి హింస పెడుతు న్నారని అన్నారు. న్యాయం తప్పనిసరిగా చంద్రబాబు నాయుడు పక్షాన నిలుస్తుందని ధర్మం పక్షాన్న రాష్ట్ర ప్రజలందరూ కూడా నిలుస్తున్నారని అన్నారు. హా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలో బయటికి వస్తారని తప్పనిసరిగా న్యాయం గెలుస్తుందని అన్నారు. ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున చంద్రబాబు నాయుడు కేసులను నిరసిస్తూ మద్దతు తెలియజేస్తూ 9261292612 నెంబర్ కి డయల్ చేస్తూ వారందరూ కూడా ముందుకు వచ్చి మద్దతు తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినిడి శ్రీను, టిడిపి నాయకులు కొరిపల్లిహరిహా ,వరి శ్రీను కొరిపల్లి ప్రసాద్ మంగినగణేష్ ,చేకూరి రవి, గుడిమెట్ల మల్లేశ్వరరావు ,బొబ్బ చంటి, సలుమూరు సురేష్, కొరుపల్లి విజయకుమార్ , తెలుగుదేశం పార్టీ నాయకులు%శ్రీ%, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతు పొలాలకు ఎకరాకు 20000 రూపాయలు ప్రభుత్వం అందించాలి




లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 22:వరి సాగు చేస్తున్న పొలాలను సర్వే నెంబర్లు ఆధారంగా సర్వే చేసి ప్రకృతి విపత్తు వలన నష్టపోయిన పొలాలకు ఎకరాకు 20వేల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చింతలపూడి మండలం సమ్మిటివారిగూడెం మల్లాయగూడెం గ్రామాల్లో ఏపీ రైతు సంఘం సిపిఐ ఆధ్వర్యంలో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వర్షాలు పడక నష్టపోయిన వరి పంటను రెవిన్యూ అధికారులు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టం ఎన్ని ఎకరాల్లో జరిగిందో ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం ఎకరాకు 20000 అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చింతలపూడి మండలంలో ఎక్కువ శాతం చెరువులపై ఆధారపడి వరి వ్యవసాయం నిర్వహిస్తున్నారని కానీ ఈ సంవత్సరం వర్షాభావ ప్రభావం తక్కువ వలన ఈ ప్రాంతంలో ఎక్కువ నష్టం జరిగిందని అదే చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఉంటే చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా చింతలపూడి మండలం లో ఉన్న చెరువులను అనుసంధానం చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని చింతలపూడి ఎత్తిపోతల పథకం తక్షణం పూర్తి చేసి ఈ ప్రాంతంలో ఉన్న చెరువులన్నీ కూడా చింతలపూడి ఎత్తిపోతల ద్వారా నింపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఇదే పరిస్థితిలో మండలంలో ఉన్న చెరువులు ఆక్రమణలకు జరిగాయని ఆ ఆక్రమణలు తొలగించి చెరువులను అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఇప్పటికే ఈ ఏరియా రైతులు కౌలు రైతులు రెండు మూడు కోటాల ఎరువులు పొలాల్లో ఉపయోగించారని ఈ ప్రాంత రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయారని తక్షణం గ్రామస్థాయిలో రెవిన్యూ వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేసి ఎంత పంట నష్టం జరిగిందో అంచనా వేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన అధికారులను కోరారు ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ మాట్లాడుతూ చింతలపూడి మండలంలో సమ్మెట వారి గూడెం మల్లాయగూడెం పోతునూరు ప్రగడవరం ఉర్లగూడెం గ్రామాల్లో పూర్తిగా వరి పంట ఎండిపోయే స్థాయి వచ్చిందని మండలంలో సుమారు మూడు వేల ఎకరాల్లో నష్టం జరిగిందని దీనిని రెవిన్యూ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే నెంబర్ ఆధారంగా నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ పర్యటనలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు కొల్లిపాటి ప్రసాద్ వంగళ్లపూడి ఆదినారాయణ సిపిఐ చింతలపూడి పట్టణ కార్యదర్శి ఎస్కే జానీ తదితరులు ఉన్నారు

## రేలంగి లో లయన్స్ క్లబ్ ఏర్పాటు .

అత్తిలి – అక్టోబర్ 22( ప్రభాత వార్త ): అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేలంగి లయన్స్ క్లబ్ ఏర్పాటయింది .క్లబ్ అధ్యక్షునిగా హెచ్ వి ఏసెస్ రామారావు , కార్యదర్శిగా కోలా నరసింహమూర్తి కోశాధికారిగా మళ్ళ వెంకట కామేశ్వరరావు , ఉపాధ్యాక్షులుగా దోనెల ప్రభాకర్ , మానే కృష్ణవేణి ఎన్నికయ్యారు. అత్తిలి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సింగులూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు , ఉప గవర్నర్ వేణుబాబు , పాపారావు నాయుడు , వంక రాజకుమారి కెవివి సత్యనారాయణ పాల్గొన్నారు .జిల్లా క్లబ్ తరుపున లక్ష రూపాయలు , పులుపు శ్రీనివాస్ 50 వేలు విరాళంగా ప్రకటించారు. 20 మంది సభ్యులుగా చేరారు .యాతం రాంబాబు , ఉలుసు భాస్కరరావు , పట్నాల వెంకటేశ్వరరావు , సన్నిధి సూర్యనారాయణ గుప్తా దాసం బాబ్జి , తాడిమేటి జయసూర్య వి .కొండ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయాధికారి టికే రాజేష్, వీఏఏ రాము, వీఆర్వో సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అలంకరణలో కాళ్లకూరు లక్ష్మీదేవీ



కాళ్ల, అక్టోబర్22 (ప్రభాతవార్త) :స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు శ్రీ లక్ష్మీ శరన్నవరాత్రి మహోత్సవాలలోబాగంగా శ్రీలక్ష్మి దేవిని సర్వమంత్ర అధిష్టాన దేవత అయిన శ్రీ గాయత్రిమాతగా అలంకరించారు. శ్రీ చక్ర అభిషేకం నిర్వహించారు. అలంకరణ దాతలు కాళ్ళకూరు వాస్తవ్యులు శ్రీ యతిరాజుల ఆండాళ్ గోష్ఠి వారిచే సామూహిక సహస్రనామ కుంకుమ పూజలు జరిగినవి. సాయంత్రం అమ్మవారికి అష్టోత్తర శతనామార్చన మరియు ఆలయ ప్రదక్షిణము గావించినారు,ఈ కార్యక్రమమునకు పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు ధర్మకర్తలుపాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేశారు.

## తెలుగుదేశం పార్టీ ప్రజా ఆదరణ బాగుంది: ఎమ్మెల్యే రామరాజు



కాళ్ల అక్టోబర్ 22, (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసిన మేలు మర్చిపోకుండా ప్రజలు ఎంతో ఆదరణ చూపిస్తున్నారని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని ఎస్సీ బోస్ కాలనీ, ఇస్కులంక గ్రామాల్లో బాబుతో నేను, ఇంటికి రాంబాబు, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం తపించే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై రాజకీయ కక్ష తో అక్రమ కేసులు బనాయించారన్నారు. మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేసి45 రోజులైనా ఇంతవరకు చంద్రబాబు నాయుడుకి బెయిల్ మంజూరు చేయకపోవడం దారుణం అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. మాజీ జెడ్పిటిసి గేదెల జాన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసిననాటినుండి ప్రజలంతా ఆందోళనతో ఉన్నారన్నారు. రాష్ట్రం అధోగదిపాలయ్యిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంతెన శ్రీనివాసరాజు, మండల టిడిపి అధ్యక్షుడు జీవీ నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గేదెల జాన్, తోట పణి బాబు, మంతెన రామరాజు, బుజ్జి బండారు వేణుగోపాలరావు, పుప్పాల బుజ్జి , గుల్లిపల్లి జోగయ్య, త్రిమూర్తులు రాజు, మోకా నరసింహ స్వామి, పత్తి సత్యనారాయణ, జ్ఞానరాజు,మేడిది రాజు , కూర్మయ్య వెంకటరావు, తిరుమల శెట్టి భాస్కరరావు, తిరుమల శెట్టి బాలాజీ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కేంద్రమైన కాళ్లలో శ్రీ లలితా యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

కాళ్ల అక్టోబర్ 23, (ప్రభాతవార్త) : దేవీ నవరాత్రుల మహోత్సవ శ్రీ చక్ర పూజలు 70 వార్షికోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. కాళ్ళ పెద పాపాయి చెరువు గట్టున సాదు పిచ్చయ్యగారిచే స్థాపించబడిన శ్రీ శివాత్మానంద ఆశ్రమంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి స్పటిక శ్రీ చక్ర మేరువులతో ప్రతిరోజు లలిత సహస్రనామ కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ లలిత యజ్ఞం నిర్వహించారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాల్గొన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని, ఆశ్రమ నిర్వాహకులు ఉచితంగా పూజలు, లలిత యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపే కృత్రిమ అవయవాలు.



ఆగిరిపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త. : పుట్టుకతో లేదా ప్రమాదంలో అవయవాలు పోగొట్టుకున్న దివ్యాంగుల జీవితాలలో కృత్రిమ అవయవాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి తెలుగు నింపుతాయని యుజిసి మాజీ సభ్యులు విజ్ఞాన్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ కే రామమూర్తి నాయుడు అన్నారు. మండలంలోని తోటపల్లి హీల్ ఎలిజిబెత్ ఫాంటసీ లెగిసిఆఫ్ హోప్ కృత్రిమ అవయవ కేంద్రంలో హైదరాబాద్కు చెందిన మండవ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మండల ఆశా ప్రియ ఆర్థిక సహాయంతో పరిమి సుబ్బారావు ముందూరు జ్యోతి కిరణ్ పిడిమి రాజులమ్మా ఐదుగురకు కృత్రిమ కాళ్ళను అందజేసిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హీల్ అమెరికా ప్రతినిధి కారలిన్ జార్జ్ లండన్ ప్రతినిధి జూలీ కన్స్టాన్స్ లండన్ ఉపాధ్యాయులు టెట్ సిమ్లెట్ అలీసన్ ఇంగ్లాండ్ విద్యార్థులు హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ సీఈవో కే. అజయ్ కుమార్,, ప్రిన్సిపాల్ సాయిబాబు సీనియర్ టెక్నీషియన్ చిన్న అవయవకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# గాయత్రీ దేవి అలంకరణలో కాళ్లకూరు లక్ష్మీదేవీ



కాళ్ల, అక్టోబర్21 (ప్రభాతవార్త) : స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు శ్రీ లక్ష్మీ శరన్నవరాత్రి మహోత్సవాలలోబాగంగా శ్రీలక్ష్మి దేవిని సర్వమంత్ర అధిష్టాన దేవత అయిన శ్రీ గాయత్రిమాతగా అలంకరించారు. శ్రీ చక్ర అభిషేకం నిర్వహించారు. అలంకరణ దాతలు కాళ్ళకూరు వాస్తవ్యులు శ్రీ యతిరాజుల ఆండాళ్ గోష్ఠి వారిచే సామూహిక సహస్రనామ కుంకుమ పూజలు జరిగినవి. సాయంత్రం అమ్మవారికి అష్టోత్తర శతనామార్చన మరియు ఆలయ ప్రదక్షిణము గావించినారు,ఈ కార్యక్రమమునకు పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు ధర్మకర్తలుపాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేశారు.







































# రేలంగి లో లయన్స్ క్లబ్ ఏర్పాటు .



అత్తిలి – అక్టోబర్ 22( ప్రభాత వార్త ): అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేలంగి లయన్స్ క్లబ్ ఏర్పాటయింది .క్లబ్ అధ్యక్షునిగా హెచ్ వి ఏసెస్ రామారావు , కార్యదర్శిగా కోలా నరసింహమూర్తి కోశాధికారిగా మళ్ళ వెంకట కామేశ్వరరావు , ఉపాధ్యాక్షులుగా దోనెల ప్రభాకర్ , మానే కృష్ణవేణి ఎన్నికయ్యారు. అత్తిలి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సింగులూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు , ఉప గవర్నర్ వేణుబాబు , పాపారావు నాయుడు , వంక రాజకుమారి కెవివి సత్యనారాయణ పాల్గొన్నారు .జిల్లా క్లబ్ తరుపున లక్ష రూపాయలు , పులుపు శ్రీనివాస్ 50 వేలు విరాళంగా ప్రకటించారు. 20 మంది సభ్యులుగా చేరారు .యాతం రాంబాబు , ఉలుసు భాస్కరరావు , పట్నాల వెంకటేశ్వరరావు , సన్నిధి సూర్యనారాయణ గుప్తా దాసం బాబ్జి , తాడిమేటి జయసూర్య వి .కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# నీటిఎద్దడి ప్రాతాలలో పర్యటించిన జిల్లా అధికారి .



అత్తిలి –అక్టోబర్ 22(ప్రభాత వార్త ):అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలో జిల్లా వ్యవసాయాధికారి జెడ్ వెంకటేశ్వరరావు పర్యటించారు .రైతులు గత 10 రోజుల నుంచి నీటి ఎద్దడి ఉన్నదని ప్రస్తుతానికి నీరు తక్కువగా వస్తున్నదని తెలియజేసారు. సాగునీటి శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ తో మాట్లాడి ఇంకో రెండు రోజులు వంతు ఇప్పించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి టికే రాజేష్ , వీఏఏ రాము, వీఆర్వో సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.





నరసాపురం పట్టణంలో శ్రీ దుర్గా దేవి,కామాక్షి దేవి నవరాత్రుల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు





































# విజయద'శమీ' వైశిష్ట్యం



భారతీయ సంస్కృతిలో పండుగలకు ఒక విశిష్ట స్థానం ఉంది. పేద వాళ్ళు, గొప్పవాల్లుఅనే తేడాలేకుండా ఎవరికి వారు తమ శక్తినుసారం ఉన్నదేదోతిని ఆనందంగా గడిపే రోజులే పండుగ రోజులు. సామాన్య ప్రజలకేకాక సాధకులకు కూడా సంతృప్తినిచ్చేవి దసరా (దశహరా) పండుగలు.

**'దసరా' అంటే...!** 'దశవారా' అనే సంస్కృత పదం వికృతి రూపం దాలిస్తే 'దసరా' అయ్యింది. 'దశవారా' అంటే పదిజన్మల పాపాల్ని నశింపజేసేది అని అర్థం. పదిరాత్రులు జరిగే ఉత్సవం కనుక 'దశహోరా' కాల క్రమేణ 'దసరా'గా మారిందని ఒకవాదన. భగవతి ధ్యానంలో దేవిని (శక్తిని) ఉపాశించడానికి నవరాత్రి వ్రతం చెప్పబడింది. పదోరోజు విజయోత్సవం అంటే విజయదశమి. దీనికే దసరాపండుగని అర్థం. 'దసనం దసరా'. దసనమంటే నాశనం, నాశనాన్ని నివారించేది 'దసరా'. అధర్మం మీద ధర్మం సాధించిన విజయమే 'దసరా'.

**శరదృతువు విశిష్టత ..** మానవజన్మకు సార్థకతను చేకూర్చేది అతని బుద్ధి. మనస్సును సక్రమంగా ఉంచుకుంటే బుద్ధి ఋజుమార్గంలో ఎక్కువగా పండించేకాలమే శరదృతువు. ఆశ్వయుజ కార్తీక మాసాలురెండూ శరదృతువే! 'శృణాతి పంకం ఇతి శరతి' శృహింసాయాం ధాతువు, అనగా బురదను పోగొట్టునది. అని అమరసింహుడు చెబుతున్నాడు. అనగా బురదను పోగొట్టి నిర్మలంగా ఉంచేది శరత్. కనుక శరదృతువులో మనస్సును నిర్మలంగా నిశ్చలంగా ఉంచుకోవడానికి మహర్షులు చెప్పిన మార్గాల్లో జగన్మాత ఆరాధన ముఖ్యమైంది. జ్యోతిషశాస్త్ర రీత్యా చంకరదడంటే తల్లి. జగజ్జనని పూర్ణమైన చైతన్య స్వరూపిణి. అని శరదృతువులో నవరాత్ర వ్రతం చేయాలి అని స్కాందపురాణమ్ చెబుతోంది. ఎందువలనంటే వసంతఋతువుశరదృ తువులు రెండూ మానవులకు రోగాల్ని కలిగిస్తాయి. వాటి నివారణకై శరదృతువులో దేవినవరాత్రులు చెయ్యాలి. వసంత ఋతువులో శ్రీరామనవరాత్రులు చెయ్యాలి. నవ అంటే తొమ్మిది అనీ నూత్నమైన అనీ అర్థాలున్నాయి. ఇవేకాక నవ అంటే పరమేశ్వరుడని, రాత్రి అంటే పార్వతి అనీ కనుక నవరాత్రి అంటే పార్వతీపరమేశ్వరులని అర్థం శివశక్తులు ప్రకృతీ పురుషుల ఆరాధనలేక వ్రతము. పూజా అనే అర్థముంది.



**చారిత్రక విశేషం..** ఈ రోజు రామచంద్రుడు రావణ సంహారం చేయడానికి వెళ్లెనని ఈ ముహూర్తం విజయనామక అభిజిత్ ముహూర్తమని చెప్పారు ఆధ్యాత్మిక కోవిదులు. భగీరథుడు దివినుండి గంగను భువికి తెచ్చింది ఈ రోజేనట. రావణ వధానంతరం శ్రీరాముడు భరతుని కలుసుకున్నాడని జనశ్రుతి. విరాటరాజు కొలువులో ఉన్న పాండవులు ఉత్తర గోగ్రహణ సమయంలో అజ్ఞాతవాసాన్ని పూర్తి చేసుకొని గాండీవాన్న చేత ధరించిన అర్జునుడు కౌరవ సేనలపై విరుచుకుపడింది విజయదశమి రోజునే. అజ్ఞాతవాసం ప్రారంభించిందీ. విజయదశమి రోజునే.

**జమ్మి చెట్టు ప్రాశస్త్యం ....** విజయాన్ని సాధించిన దశమి కనుక దీనికీ ఆ పేరు వచ్చిందని మన పూర్వీకులు చెబుతున్నారు. ఉదయాన శ్రవణా నక్షత్రంతో కూడిన తిథి 'విజయ' అనుపేరు కల్గిన అథిగా గుర్తించాలి. ఈ రోజు ఏకాదశియన్నను 'విజయదశమి'గానే గ్రహించాలి. ఈ విజయ దశమి తిథియందు సీమను (హద్దును) దాటి శమీవృక్షాన్ని సమీపించి దానికి అర్చనాదులను ఆచరించాలి. సాయంకాలము కొంచెము తారలు ఉదయిం చుచుండగా సమోల్లంఘనము చెయ్యాలి. ఈ కాలము సర్వకార్యములకు విజయము లభిస్తుంది. శ్రీరామచంద్రుడు ఈ సమయంలోనే శమీ (జమ్మి) వృక్షాన్ని పూజించాడు. జమ్మిచెట్టు యొక్క ప్రాశస్త్యం గోపథ బ్రాహ్మణవలో చక్కగా విశదీకరింపబడింది. ఓ శమీవృక్షమా! నీకు అమంగళములను పాపాలను నాశనము చేయుదానవు. దుస్వప్నాలను నాశనం చేయుదువు. శుభాకరమగు నిన్ను నేను సేవించుచున్నాను. అని భావం. విజయదశమి అన్ని శుకర్మలను ప్రారంభించుటకు మంచి రోజు. శ్రవణ నక్షత్రంలో కూడిన దశమి పట్టాభిషేకానికి యోగ్యమని శాస్త్రాలు చెబుతున్నాయి. అనగా ఎట్టిని ముళ్లుగల శమీ వృక్షము పాపాన్ని నశింపచేస్తుంది. పాండవుల అజ్ఞాతవాసమునందు అర్జునునిని దివ్యాస్త్రాలను దాచింది. అట్టి ఓ శమీవృక్షమా! నీవు రామునిచే రావణ సంహారణార్థం పూజింపబడి ఆన్నిఇచ్చావు. నేచేసెడు యాత్రయందు నిర్వఘ్నంగా సౌఖ్యం ఇమ్మని అర్థం ఒకవేళ శమీ వృక్షం లేనపుడు అశ్మంతక వృక్షాన్ని తెచ్చి పూజించాలి.

అశ్మంతక మహావృక్ష మోదోషనివారణ
ఇష్టానాం దర్శనం దేమి శత్రూణాంచ వినాశనం'



అని ప్రార్థించాలి. రాజు శత్రువును ప్రతిమగచేసి, ఖడ్గంతో చేధించాలి. దోషాలన్నీ నశింపచేసి, ఇష్టకామ్యాలను తీర్చే ఓ అశ్మంతక **మహావృక్షమా!** శత్రువుల లేకుండా నన్ను కాపాడుము.

**'గృహీత్వా సాక్షతామార్ద్రాం శమీమల గతాంమృదం
గీతవాదిత్ర నిర్ఘోషై దానయేత్ స్వగృహం ప్రతి
తతో భూషణవస్త్రాది ధారయేతి స్వజనైస్సహ
నీరాజ్యమానః పుణ్యాభి యువతీభిః సుమంగలం'**

ధర్మసింధు ద్వితీయ పరిచ్ఛేదము. అనగా రాజు శమీపూజానంతరమందు దాని మొదటి యందు అక్షతలతోకూడా తడిసియున్న మృత్తిక (మట్టి) తీసి పాత్రలో నుంచి గీతావాద్యములతో కూడా ఇంటికి తెచ్చి మంచి వస్త్ర భూషణాదులను బంధువులతో ధరించి పుణ్యస్త్రీలచే మంగళమగు నీరాజనాన్ని గైకొనాలి. అనిఅర్థం. దేశాంతరమునకు వెళ్లువారు ఈ దశమియందు విజయ' ముహూర్తాన చంద్రతారాబం లేకపోయిన ప్రయాణము చేయవచ్చునని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆశ్వయుజశుక్ల దశమి విజయనామముకలది కనుక సర్వకాలం శుభప్రదమౌతాయి.

**- ఆచార్య శ్రీవత్స**

## 2 అలంకారాల్లో నేడు దుర్గమ్మ

### శ్రీ మహిషాసురమర్ధినిగా దుర్గమ్మ



**" మహిషమస్తకనృత్త వినోదిని స్ఫుటరణన్మణి నూపుర మేఖలా
జనరక్షణ మోక్ష విధాయిని జయతి శుంభ నిశుంభ నిషూదిని "**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో నవమి తిథిన అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిస్తుంది. దేవీ నవావతారాలలో అత్యుగ్రరూపం మహిషాసురమర్దినీదేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్దినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసింది. ధర్మ విజయానికి సంకేతంగా ఆశ్వయుజ శుద్ధనవమినే 'మహర్నవమి' గా భక్తులు ఉత్సవం జరుపుకొంటారు. సింహ వాహనారూఢియై పాశం, పరశు, త్రిశూలం, చక్రం, ఖడ్గం, విల్లు, ఆదిగా గల ఆయుధాలను ధరించిన అమ్మ సకల దేవతల అంశాలతో మహాశక్తి రూపంతో ఈ రోజున దుర్గమ్మవారు దర్శనమిస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించిన అమ్మను మహిషాసురమర్దినీదేవీగా పూజిస్తే శత్రుభయం తొలగిపోయి సకల విజయాలు కలుగుతాయి. విజయవాడలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారు ఆ ఉగ్రరూపంతోనే పూర్వకాలంలో దర్శనమిచ్చేది. ఆ తల్లి ఉగ్రరూపాన్ని శ్రీ చక్రంలోకి ప్రతిపాదించి 'అయిగిరి నందిని నందిత మేథిని' అంటూ స్తుతిస్తూ స్తోత్రం చేశాడు శంకరాచార్య స్వామివారు. దీంతో అమ్మవారు శాంతస్వరూపిణిగా సకల జీవకోటిని తన చల్లని చూపులతో అనుగ్రహిస్తోంది. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితం లభిస్తుంది.

**అలంకారం:** అమ్మవారిని మిరప పండు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం సర్వసమ్మోహిన్యైస్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. చండీ సప్తశతి హోమం చెయ్యాలి.

**నైవేద్యం:** చిత్రాన్నం (పులిహోర), గారెలు, వడపప్పు , పానకం నివేదన చెయ్యాలి.

### శ్రీ రాజరాజేశ్వరి దేవి



**"అంబారౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీవైష్ణవీ
బ్రహ్మాణీత్రిపురాంతకీ సురనుతాదేదీప్యమానోజ్జ్వలా
చాముండాశ్రిత రక్షపోష జననీదాక్షాయణీ పల్లవి
చిద్రూపి పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరీ"**

దసరా ఉత్సవాలలో దశమి తిథిన అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీదేవిగా దర్శనమిస్తారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి చివరి రూపం శ్రీరాజరాజేశ్వరీదేవి. సకల భువన బ్రహ్మాండాలకు ఈమె ఆరాధ్యదేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఈమెను 'అపరాజితాదేవి' గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది. ఈమె స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. కోటి సూర్య సమప్రభ. కోటి సూర్యులను ఒకసారి ఒకేచోట చేర్చినంత ప్రకాశవంతంగా ఈ తల్లి వెలుగొందుతుంటుంది. పరమేశ్వరుడి వామఅంకం ఈమెకు ఆసనం. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. ఈమె యోగమూర్తి. మాయా మోహిత పూరితమైన మానవ మనోచైతన్యాన్ని శ్రీరాజరాజేశ్వరీదేవి ఉద్దీపితం చేసి, మోక్ష కైవల్యాన్ని కలిగిస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీచక్రానికి ఈమె అధిష్టాన దేవత.

**అలంకారం :** ఆకుపచ్చ వర్ణం లేదా లేత కనకాంబరం వర్ణం కలిగిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**.మంత్రం:** ఐం క ఏ ఈల హ్రీం, క్లీం హసకహల హ్రీం సౌః సకల హ్రీం" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. శ్రీలలితా సహస్రనామం పారాయణ చేసి కుంకుమార్చన, సువాసినీ పూజ చెయ్యాలి. వీలైనవారు శ్రీచక్రార్చన చేస్తే మంచిది.

**నైవేద్యం:** అమ్మవారికి లడ్డూలు నివేదన చేయ్యాలి.

**-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ**

## విజయదశమి

ఆలోచనలను కట్టిపెట్టి
కార్యోన్ముఖుడవ్వాలని
ఆయుధాలను చేతపట్టి
యుద్ధరంగంలో కాలుదువ్వాలని !
కష్టాలు ఎన్ని ఎదురైనా
చివరన నిజానిదే విజయమని
అసురత్వం ఆశ్వాశ్వతమని
గెలుపు సురమని తెలిపే పండుగ !
దానవత్వంపై మానవత్వం
ఆధిపత్యం వహించిన రోజు
రాక్షసత్వం శిక్షకు అర్హమని
ధర్మానిదే పై చేయని చెప్పిన రోజు!!
విజయాలను ఉత్సాహంగా
జరుపుకునే రోజు విజయదశమి!!

**- జగ్గయ్య.జి**

## ఆడపిల్లలను పూజిస్తారు !



**పంజాబ్‌లో శరన్నవరాత్రులు ...** పంజాబీలు నవరాత్రులను స్త్రీత్వానికి ప్రతీకగా నిర్వహించు కుంటారు. తొమ్మిది రోజులూ అమ్మవారి రూపాలన్నీ కలిపి శక్తిగా పూజిస్తారు. మహిళలు తొలి ఏడు రోజుల్లో ఉపవాసం ఉండి, ఒంటి పూట ఫలహారం, పండ్లనే తీసు కుంటారు. ఉల్లి, వెల్లుల్లిని దరి చేరనీయరు. ఎనిమిది, తొమ్మిది రోజుల్లో తొమ్మిదిమంది బాలికలకు 'కంజక్ పూజ' (కన్యాపూజ) నర్విహిస్తారు. మగవాళ్లు ఆ పిల్లల కాళ్లు కడిగితే.. మహిళలు నుదుటిన కుంకుమ పెట్టి, వాళ్లని అలంకరిస్తారు. తర్వాత వారికి పూరీ, హల్వా వంటివి వండిపెడతారు. ఆ అమ్మాయిలనే అమ్మవారిగా భావించి, ఆశీర్వచనం తీసుకుంటారు. ఆపై మిఠాయిలు, బహుమతులూ ఇచ్చి పంపిస్తారు. కొందరు నవరాత్రి తొలిరోజున ఒక కుండలో గోధుమ విత్తనాలు చల్లి, ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తారు. ఎనిమిదో రోజున నీటిలో నిమజ్జనం చేస్తారు. రాత్రుళ్లు గార్బా, దాండియా నృత్యాలు చేస్తారు. విజయదశమి రోజున చెడుపై మంచి గెలుపునకు గుర్తుగా రావణ, కుంభకర్ణ, మేఘనాథుడి రూపాలను దహనం చేస్తారు. ❑

## వేడుకల్లో అందంగా..



అందం విషయంలో తొలి ప్రాధాన్యం ముఖానిదే! ఈ క్రమంలోనే ముఖం, కళ్లు, పెదాలు.. కళగా ఉంటేనే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది. అందుకోసం ఈ చిట్కాలు పాటిస్తే సరి.

**ముచ్చటైన మోము కోసం..**

- చివరి నిమిషంలో అందంగా కనపడాలన్న ఆలోచనతో కనుబొమ్మలు సరిచేయడం, ముఖంపై గల అవాంఛిత రోమాలను తొలగించడం చేయకూడదు. కనుబొమ్మలు మరీ ఎక్కువగా పెరిగాయనుకుంటే చుట్టూ ఉన్న కొన్ని వెంట్రుకలను మాత్రం తొలగించి మిగిలిన వాటిని కన్సీలర్ సహాయంతో చర్మం రంగులో కలిసేలా చేయాలి. తద్వారా సహసిద్ధంగా కనిపించే అవకాశం ఉంటుంది.
- ఒకవేళ కళ్ల కింద నలుపు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తే చల్లని పాలలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకుని కాసేపు కునుకు తీయండి. అదే సమయంలో అందుబాటులో ఉన్న ఏదైనా ఒక పండు గుజ్జునో లేక టొమాటో రసాన్నో ముఖనికి, మెడకి ప్యాక్‌లా వేసుకుని ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఒకసారి రెండు పనులూ పూర్తవుతాయి.
- సరైన నిద్ర ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుందని మర్చిపోకండి. అందుకే ఎంత హడావిడిగా ఉన్నా నిద్ర సమయాన్ని మాత్రం తగ్గించకండి.
- కాస్త ఉప్పు, చిటికెడు వంటసోడా కలిపి దంతాల ను శుభ్రం చేసుకుంటే దంతాలు మిలమిలా మెరుస్తాయి.
- పెదాలను చక్కరతో స్క్రబ్ చేసి, కడిగిన తర్వాత వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి.



**కురులు కూడా ముఖ్యమే!**

హెయిర్ ప్యాక్ వేసుకునే సమయం లేకపోతే నాలుగు విటమిన్-ఇ ట్యాబ్లెట్లను కత్తిరించి, అందులోని లిక్విడ్‌ని మీ వెంట్రుకలకు సరిపడేంత కొబ్బరి నూనెలో కలిపి కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. ఆపై ఒక ఐదు నిమిషాలు మర్దన చేసి ఇరవై నిమిషాల తర్వాత షాంపూ చేసుకోవాలి. (కళ్లకు, ముఖానికి ప్యాక్ చేసుకున్న సమయంలోనే ఈ నూనెను కూడా అప్లై చేసుకోవడం వల్లసమయం కలిసొస్తుంది.)



**మృదువైన చేతులు, సున్నితమైన పాదాల కోసం..**

- మెనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకునే సమయం లేనప్పుడు చేతికి, కాలికి ఉన్న గోళ్లని షేప్ చేసుకుని, హెయిర్ మాస్క్ కోసం తయారు చేసుకున్న కొబ్బరి నూనె మిశ్రమాన్ని పట్టించాలి.
- మడమలకి ఉన్న పగుళ్లని, మృత చర్మాన్ని స్క్రబ్బర్‌తో తొలగించాలి.
- ఇందాక తయారు చేసుకున్న ఫేస్‌ప్యాక్‌ని గోళ్ల భాగం వదిలి.. కాళ్లు, చేతులకు రాసుకుని ఆరిన తర్వాత కడిగేయాలి. కడిగిన వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ❑



## చిన్న వయసులోనే పుస్తకాల్ని..

పుస్తకానికి మించిన నేస్తం వేరొకరు ఉండరేమో. కానీ పుస్తకంతో దోస్తీ అంత సులభం కాదు. అలాగని కష్టమూ కాదు. అయితే వీలైనంత చిన్న వయసులోనే పిల్లలకు పుస్తకాల్ని పరిచయం చేస్తే అవి వారి జీవితంలో భాగమై పోతాయంటున్నారు నిపుణులు. అందుకోసం వాళ్ల సూచనలేంటంటే..

- అప్పుడప్పుడే పదాలు పలుకుతున్న ఆరేడు నెలల పిల్లల నుంచి మాట్లాడ గలిగే రెండేళ్ల పిల్లల వరకు ఎవరికైనా పుస్తకాల్ని పరిచయం చేయొచ్చు. వయసునుబట్టి చిన్నారుల్ని వీలైనంత తక్కువ సమయం పుస్తకాల ముందు కూర్చో బెట్టాలి. ఎందుకంటే వీళ్ల ఎక్కు సమయం దేనిమీదా ధ్యాస పెట్టలేరు. పుస్తకాల విషయంలోనూ అంతే. పూటకు 5-10 నిమిషాలు కేటాయిస్తే చాలా ఎక్కువ.
- పిల్లలకు పుస్తకాలు చదివి వినిపించేటప్పుడు వాళ్లని ఒళ్లో కూర్చోబెట్టుకోండి. అంటే దగ్గరగా తీసుకోండి. ఆ సమయంలో వారికెంతో హాయిగా అనిపిస్తే చాలు. చెప్పింది శ్రద్ధగా వింటారు.
- పిల్లలను నిద్ర పుచ్చే ముందు కథలు చెప్పటం అందరికీ అలవాటు. అదే సమయానికి పుస్తకంలో కథ చూడమూ అలవాటు చేయండి. బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన సమయం.. ఇలా రోజూ ఒక సమయానికి పుస్తకంలో కథ చూపడమూ అలవాటు చేయండి. బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన సమయం.. ఇలా రోజూ ఒక సమయానికి పుస్తకంలో కథలు చెప్పడం అలవాటు చేయడం మంచిది. దీనివల్ల వాళ్లూ ఆ సమయం వచ్చేసరికి మానసికంగా స్థిమైపోతారు.
- పిల్లలకు చదివి వినిపించడంకంటే కూడా బొమ్మలు చూపిస్తూ కథ చెప్పడం చాలా ముఖ్యం. మీరు చదువుకుంటూ పోతుంటే వారి ధ్యాస ఇంకో అంశం మీదకి మళ్లుతుంది. అదే బొమ్మల్ని చూపిస్తూ వివరిస్తే శ్రద్ధగా వింటారు. ఇలా కొన్నాళ్లు అలవాటు చేస్తే చాలు. స్కూల్‌కి వెళ్లాక వాళ్లు పుస్తకాల పురుగులైపోతారు. ❑



## చెలి చిట్కా

బియ్యాన్ని మిక్సీ పట్టేటప్పుడు అందులో చెంచా పంచదార కలిపితే బియ్యపిండి తెల్లగా వస్తుంది.








# కివీస్‌పై భారత్ విజయం

**ధర్మశాల:** కివీస్‌తో మ్యాచ్ ద్వారా తొలిసారి వరల్డ్‌కప్ మ్యాచ్‌లోకి అడుగుపెట్టిన సూర్యకుమార్ యాదవ్ కాసేపటికే రనౌట్ అయ్యాడు. అనవసర పరుగుకు యత్నించిన సూర్య కోహ్లీతో సమన్వయ లోపం కారణంగా రనౌట్ అయ్యాడు. దీంతో 274 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 191 పరుగుల వద్ద ఐదవ వికెట్ కోల్పోయింది. సూర్య రనౌట్‌కు కోహ్లీ స్వార్థమే కారణమంటూ కొందరు విరాట్‌ను టార్గెట్ చేస్తుండగా కొందరు మాత్రం ఇది సూర్య తప్పిదమేనని అంటున్నారు. వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లో సూర్య రనౌట్. కోహ్లీతో సమన్వయం చేసుకోలేకపోయినా సూర్య. విరాట్ స్వార్థం వల్లే రనౌట్ అంటున్న నెటిజన్లు. ధర్మశాల వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతోన్న వరల్డ్‌కప్ మ్యాచ్‌లో భారత్ కీలకమైన సూర్యకుమార్ యాదవ్ వికెట్ కోల్పోయింది. విరాట్ కోహ్లీతో సమన్వయ లోపం కారణంగా సూర్య రనౌట్ అయ్యాడు. బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ 33.5వ ఓవర్లో సూర్య కవర్ దిశగా షాట్ ఆడాడు. బంతి ఫీల్డర్‌ను దాటి వెళ్లిందనుకుని ముందుకు పరిగెత్తుకుంటూ వచ్చాడు. కానీ ఫీల్డర్ డైవ్ చేసి బంతిని అందుకోవడంతో కోహ్లీ వెనక్కి తగ్గాడు. కానీ ఫీల్డర్‌ను చూసుకుని సూర్య పరిగెత్తుకుంటూ కోహ్లీ దాకా వెళ్లిపోయాడు. కానీ విరాట్ ముందుకు పరిగెత్తకపోవడంతో సూర్య వెనక్కి తిరగాల్సి వచ్చింది. కానీ సూర్య క్రీజ్‌కుచాలా దూరంలో ఉండగానే ఫీల్డర్ కీపర్‌కు బంతిని త్రో చేయడం, కీపర్ వికెట్లను గిరాటేయడం జరిగిపోయింది. దీంతో వన్డే వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్ ఆడుతోన్న సూర్య 4 బంతుల్లో 2 పరుగులు చేసి నిరాశగా పెవిలియన్ చేరాల్సి వచ్చింది. అయితే కోహ్లీ స్వార్థం వల్లే సూర్య రనౌటయ్యాడని ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. వికెట్ల మధ్య వేగంగా పరిగెత్తుకుంటూ వెళితే తేలిగ్గా సింగిల్ వచ్చేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న బ్యాటర్ వేగంగా పరిగెత్తడానికి అవకాశం ఉంటుంది. అందులోనూ కోహ్లీ లాంటి ఫిట్‌గా ఉండే ఆటగాడు వేగంగా పరిగెత్తగలడు. అయినా సరే కోహ్లీ ఫీల్డర్‌ను గమనిస్తూ పరిగెత్తకుండా ఆగిపోయాడు. మరో కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ మాత్రం ఇది సూర్య తప్పిదం అని అభిప్రాయపడుతున్నాడు. సూర్యకోహ్లీ వైపు చూస్తున్నాడు. కానీ కోహ్లీ మాత్రం బంతివైపు చూస్తున్నాడు. సూర్య ఔట్ కావడం బాధించింది. వరల్డ్‌కప్ ఫస్ట్ మ్యాచ్‌లోనే రనౌట్‌గా వెనుదిరగాలని ఎవరూ కోరుకోరు అని కామెంట్రీ సమయంలో మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. సాధించాల్సిన రన్ రేట్ ఓవర్‌కు ఆరు పరుగుల్లోపే ఉన్నప్పుడు సూర్య ఆ పరుగు కోసం ప్రయత్నించకుండా ఉంటే బాగుండేది. కానీ కొందరు నెటిజన్లు మాత్రం కోహ్లీనే తప్పుబడుతున్నారు. 2020 ఐపీఎల్ ఫైనల్లో సెటిల్ అయిన బ్యాటర్ రోహిత్ కోసం వికెట్ త్యాగం చేసిన సూర్య ఇప్పుడు కూడా అలాగే చేశాడని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. రనౌట్ విషయంలో తప్పు ఎవరిదైనా కావచ్చుకానీ భారత్‌ను మాత్రం సూర్య త్వరగా ఔట్ కావడం ఒకింత కంగారుపెట్టింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌట్ కాగా భారత్ ఓపెనర్లు రోహిత్, గిల్ తొలి వికెట్‌కు 71 పరుగులుజోడించి శుభారంభం అందించారు. కానీ రోహిత్, గిల్ 5 పరుగుల గ్యాప్‌లో ఔటయ్యారు. ఈ దశలోకోహ్లీ, అయ్యర్ మూడో వికెట్‌కు 52 పరుగులు జోడించారు. నాల్గో వికెట్‌కు కోహ్లీ, రాహుల్ 54 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం బలపడుతుండగా, శాంటర్న్‌రాహుల్‌ను ఎల్బీగా ఔట్ చేశాడు. తర్వాత కాసేపటికే జట్టు స్కోరు 191 పరుగుల వద్ద సూర్య రనౌట్ అయ్యాడు.

## సిగ్గుపడితే పాకిస్థాన్‌కు వచ్చేయ్..

### ఇండియన్ జర్నలిస్ట్‌పై కనేరియా ఫైర్!

**ఇస్లామాబాద్:** భారత మహిళా జర్నలిస్ట్ ది ప్రైవ్ సీనియర్ ఎడిటర్ ఆర్ఫా ఖనుమ్ షెర్వాణీపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా మండిపడ్డాడు. భారతీయురాలిగా ఉండేందుకు సిగ్గుపడితే పాకిస్తాన్‌కు వచ్చేయాలని సూచించాడు. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో భారత అభిమానుల ప్రవర్తనను తప్పుబడుతూ ఖనుమ్ షెర్వాణీ ట్వీట్ చేయగా డానిష్ కనేరియా ఘాటుగా స్పందించాడు. ప్రపంచకప్ మ్యాచ్‌ల సందర్భంగా భారత అభిమానులు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తన భారతీయురాలైన నాకే ఇబ్బందిగా, సిగ్గుగా అనిపిస్తోంది. ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి తీసుకొచ్చే క్రీడలను కూడా మోదీ, ఆరెస్సెస్ విధానం నాశనం చేసింది అని ఖనుమ్ షెర్వాణీ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌పై డానిష్ కనేరియా ఘాటుగా స్పందించాడు. భారతీయురాలిగా సిగ్గుపడితే మా దేశం పాకిస్తాన్‌కు వచ్చేయండి. మీలాంటి వారికి భారత్‌లో చోటు లేదు. ప్రపంచకప్‌ను భారత్‌లో చాలా మంది ప్రజలు ఆస్వాదిస్తున్నారని ఖచ్చితంగా చెప్పగలను అని డానిష్ కనేరియా ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్స్ నెట్టింట వైరల్‌గా, కనేరియాకు భారత అభిమానులు మద్దతు తెలుపుతున్నారు. హిందువైన కనేరియా పాకిస్తాన్ తరఫున 61 టెస్ట్‌లు, 18 వన్డేలు ఆడాడు. తాజాగా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఫోటోలను కూడా కనేరియా ట్విటర్ వేదికగా పంచుకున్నాడు. ఈ ఫోటోలను చూసి అవాక్కైన నెటిజన్లు పాకిస్తాన్‌లో ఇది ఎక్కడ? అని ప్రశ్నిస్తున్నారు. అక్కడ నవరాత్రి ఉత్సవాలు కూడా జరుపుతారా? అని అడుగుతున్నారు. దేశ విభజన సమయంలో కొందరు హిందువులు అక్కడే ఉండిపోయారు. అలా ఉండిపోయిన కుటుంబాల్లో కనేరియా ఫ్యామిలీ ఒకటి. భారత్‌పై ఆతను ప్రేమ చూపించడం ఇదే తొలిసారి కాదు. భారత ప్రధాని నరేంద్ర మోదీని కనేరియా విపరీతంగా అభిమానిస్తాడు. ఆయన పుట్టినరోజుకు విషెస్ కూడా తెలియజేశాడు. ఈ క్రమంలో కనేరియా సొంత అభిమానుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు.

## స్టార్ ఓపెనర్‌గా అరుదైన ఘనతను సొంతం చేసుకున్న శుభ్‌మన్‌గిల్



**ధర్మశాల:** టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 2000 పరుగుల మైలురాయిని అందుకున్న బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ట్రెంట్ బౌల్ట్ వేసిన 7వ ఓవర్‌లో నాలుగో బంతిని బౌండరీ బాది వన్డేల్లో 2000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 38 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించిన శుభ్‌మన్‌గిల్ అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో హషీమ్ ఆమ్లా 12 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. 40 ఇన్నింగ్స్‌ల్లోనే 2000 పరుగులు పూర్తి చేసుకున్న హషీమ్ ఆమ్లా ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉండగా శుభ్‌మన్‌గిల్ వెనక్కి నెట్టాడు. ఆతనితో పాటు 45 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్‌సాధించిన జహీర్ అబ్బాస్, కెవిన్ పీటర్సన్, బాబర్ ఆజామ్, రాసీ వాన్ డెర్ డస్సెన్‌లను కూడా గిల్ అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో 5 బౌండరీలతో మంచి టచ్‌లో కనిపించిన శుభ్‌మన్‌గిల్ ఫెర్గూసన్ షార్ట్ పిచ్ బాల్‌కు క్యాచ్ ఔటై వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్ సెంచరీతో చెలరేగగా రచిన్‌రవీంద్ర హాఫ్ సెంచరీతో రాణించాడు. టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ కివీస్ పతనాన్ని శాసించాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా బుమ్రా, సిరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు.

## 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో ఒకే ఒక్కడు!




**ధర్మశాల:** టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ సంచలన ప్రదర్శనతో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో తొలి అవకాశాన్ని అందుకున్న మహమ్మద్ షమీ సంచలన బౌలింగ్‌తో నిప్పులు చెరిగాడు. హార్దిక్ పాండ్యా గాయంతో తుది జట్టులో చోటు దక్కించుకున్న షమీ ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు. వన్డే ప్రపంచకప్‌లో ఇప్పటి వరకు 12 ఇన్నింగ్స్‌లు ఆడిన షమీ 36 వికెట్లతో సత్తా చాటాడు. 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో 12 ఇన్నింగ్స్‌ల తర్వాత షమీ సాధించిన రికార్డులను మరే బౌలర్ కూడా అందుకోలేదు. అత్యధిక వికెట్లు, ఎక్కువసార్లు అయిదు వికెట్ల ఘనత అందుకోవడంతో పాటు మెరుగైన యావరేజ్, తక్కువ స్ట్రైకరేట్‌తో బౌలింగ్ చేసిన బౌలర్‌గా మహమ్మద్ షమీ గుర్తింపు పొందాడు. ప్రపంచకప్ చరిత్రలో 12 ఇన్నింగ్స్‌ల్లో మిచెల్ స్టార్క్ 31 వికెట్లు తీయగా, లసిత్ మలింగా 26 వికెట్లు తీసారు. ఈ ఇద్దరిని తాజా ఇన్నింగ్స్‌తో షమీ అధిగమించాడు. చివరి మూడు వన్డేల్లో షమీ రెండు సార్లు అయిదు వికెట్ల ఘనతను అందుకోవడం విశేషం. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్ సెంచరీతో చెలరేగగా రచిన్‌రవీంద్ర హాఫ్ సెంచరీతో రాణించాడు. టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ కివీస్ పతనాన్ని శాసించాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా, బుమ్రా, సిరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన భారత్ నిలకడగా ఆడుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 71 పరుగులు జోడించిన అనంతరం రోహిత్, శుభమన్‌గిల్ 5 పరుగుల వ్యవధిలో వెనుదిరిగారు. ఈ పరిస్థితుల్లో ధాటిగా ఆడిన శ్రేయస్ అయ్యర్‌ను ట్రెంట్ బౌల్ట్ షార్ట్ పిచ్ బాల్‌తో బోల్తా కొట్టించాడు. దాంతో భారత్ 128 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన కెఎల్ రాహుల్, కోహ్లీ నిలకడగా ఆడుతున్నారు.

# దిగ్గజ కంపెనీలు ఉక్కిరిబిక్కిరి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** 140 కోట్లకుపైగా జనాభా కలిగిన భారతదేశంలో అనేక ఇతర దేశాలకు చెందిన బహుళజాతి సంస్థలు తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నాయి. ఇందులో చాలా కంపెనీలు స్నేహపూర్వక దేశాలకు చెందినవే. అయితే ప్రస్తుతం ఆదాయపు పన్ను చట్టంపై అక్టోబరు 19న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దేశంలో వ్యాపారాలు చేస్తున్న అనేక బహుళ జాతి (ఎంఎన్‌సి) కంపెనీలకు ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ఈ తీర్పు వల్ల వారు అధిక పన్నులు చెల్లించాల్సి రావొచ్చు. అలాగే అదనపు పన్ను చెల్లించడంతో పాటు గతంలోని కేసులను కూడా తిరిగి తెరవడానికి దారితీయవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను ఒప్పందాల ప్రకారం, 'అత్యంత అనుకూలమైన దేశం' నిబంధన ఆదాయపు పన్ను చట్టం కింద నోటిఫై చేయబడే వరకు స్వయంచాలకంగా ట్రిగ్గర్ కాదంటూ సుప్రీం ధర్మాసనం సంచలన తీర్పును వెలువరించింది. దీని కారణంగా ప్రభుత్వానికి మిలియన్ డాలర్ల అదనపుపన్ను రాబడులు వచ్చే అవకాశం ఉంది. తీర్పుకు అనుగుణంగా పన్నుఅధికారులు తాజాగా చర్యలు చేపట్టి పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా పునరుద్ధరించే అవకాశం ఉందని ఎకెఎం గ్లోబల్ టాక్స్ పార్ట నర్ అమిత్ మహేశ్వరి పేర్కొన్నారు. ద్వంద్వ పన్నుల ఎగవేత ఒప్పందాల వర్తించే తేదీని, మోస్ట్‌ఫేవర్డ్ నేషన్ నిబంధనలకు దాని సంబంధాన్ని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దీంతో కోర్టులో పెండింగ్‌లో ఉన్న 11 పిటిషన్లు పరిష్కరించబడ్డాయి. ఏప్రిల్ 2021లో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనబెట్టి సుప్రీం కోర్టు డివిజన్ బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్‌లో సభ్యులుగా ఉన్న దేశాలతో వివిధ భారతీయ ఒప్పందాల్లో ఉన్న ఎంఎఫ్‌ఎన్ క్లాజ్ వివరణతో కూడిన ఢిల్లీ హైకోర్టు నిర్ణయాల నుంచి అప్పీళ్లు తలెత్తాయి. ద్వైపాక్షిక ఒప్పందాలు నెదర్లాండ్స్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ మధ్య ఉన్నాయి. మొత్తానికి దీంతో ఆదాయపు పన్ను అధికారులు పాత కేసులను తిరిగి తోడే అవకాశం ఉందని తెలుస్తోంది.



## బ్లూ ఆధార్ కార్డుతో ఉపయోగాలెన్నో..

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** దేశంలోని ప్రజలకు ఆధార్ కార్డును భారత ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయం విదితమే. ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు, సబ్సిడీలు పొందాలన్నా, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల్లో పనులు కావాలన్నా ఇది తప్పనిసరి. 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన కార్డులను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న విషయం విదితమే. అయితే 2018లో బ్లూ ఆధార్ కార్డులను ప్రవేశపెట్టింది. అయితే ఈ ప్రత్యేక గుర్తింపు కార్డులు ఐదేళ్లలోపు పిల్లల కోసం తీసుకురాబడింది. కానీ ఐదేళ్లు నిండిన తర్వాత మాత్రం ఇది పనిచేయదు. సాధారణ ఆధార్ వినియోగదారుల మాదిరిగా వేలిముద్రలు, రెటీనా వివరాలు బ్లూ కార్డుల్లో 5 యేళ్లు నిండిన తర్వాత పొందుపరిచి అప్‌డేట్ చేస్తారు. పిల్లలకు బ్లూ ఆధార్ కార్డు పొందడానికి తల్లిదండ్రులు అవసరమైన డాక్యుమెంట్లతో దగ్గరలోని ఆధార్ కేంద్రాన్ని సంప్రదించాలి. కార్డును పొందేందుకు అడ్రస్ ప్రూఫ్, సదరు పిల్లల బర్త్ సర్టిఫికెట్ తమతో పాటు తీసుకెళ్లాలి. దరఖాస్తు ఫారమ్‌తో పాటు సర్టిఫికెట్లను జతచేయాలి. తల్లిదండ్రుల ఆధార్ వివరాలతో పాటు మొబైల్ నంబర్ వివరాలు జతచేయాలి. కార్డుపై ముద్రించేందుకు ఆధార్ కేంద్రంలో చిన్నారుల ఫోటోను తీస్తారు. అన్ని వివరాలు వెరిఫై చేసిన తర్వాత 60 రోజుల్లోపు బ్లూ ఆధార్ కార్డు జారీ అవుతుంది. బ్లూ ఆధార్‌కార్డును పిల్లలకు గుర్తింపు రుజువుగా వినియోగించవచ్చు. బ్లూ ఆధార్ కార్డు సహాయంతో పిల్లలు అర్హత కలిగిన ప్రభుత్వ సబ్సిడీ పథకాలను పొందవచ్చు. పిల్లలకు మధ్యాహ్న భోజన స్కీమ్ పొందడానికి ఈ బ్లూ ఆధార్‌కార్డు ఉపయోగపడుతుంది. నకిలీ-నిజమైన విద్యార్థుల వివరాలను వినియోగించుకుంటుంది. అలాగే అడ్మిషన్ ప్రక్రియ కోసం తల్లిదండ్రులు బ్లూ ఆధార్ కార్డులను అందించాలని అనేక పాఠశాలలు పట్టుబడుతున్నాయి. పసిబిడ్డను నమోదు చేయడానికి తల్లిదండ్రులు హాస్పిటల్ డిశ్చార్జ్ స్లిప్ లేదా జనన ధృవీకరణ పత్రాన్ని అందించాల్సి ఉంటుంది.




## స్టాక్ మార్కెట్ ఆదాయానికి పన్ను ఇలా లెక్కిస్తారు..

**ముంబై, అక్టోబరు 22:** ప్రస్తుతం దేశంలో చాలామంది తమ డబ్బును స్టాక్ మార్కెట్ ఈక్విటీల్లో పెట్టుబడులుగా పెడుతున్నారు. పెట్టుబడులపై పెరుగుతున్న అవగాహనతో యువత ఎక్కువగా తమ డబ్బును స్టాక్ మార్కెట్ సాధనాల్లో ఇన్వెస్ట్ చేసి మంచి రాబడులను పొందుతున్నారు. అయితే ఇప్పుడు చాలా మందిలో ఉండే అనుమానం దీని నుంచి వచ్చిన ఆదాయానికి ఎలా పన్ను లెక్కిస్తారు అన్నదే. అసలు దీనిపై పన్నులు చెల్లించాలా, అక్కర్లేదా అనే విషయాలు తెలుసుకోవాలి. స్టాక్ మార్కెట్లో కొనుగోలుచేసిన షేర్లను విక్రయించడం ద్వారా వచ్చిన ఆదాయం బిజినెస్ ఆదాయం లేదా కేపిటల్ గెయిన్స్ విభాగం కింద చూపించాల్సి ఉంటుంది. అంటే ఇటీవల మార్కెట్ల ర్యాలీ కారణంగా వాటాలు విక్రయించి లాభాలు సంపాదించిన వారు దీనిని తప్పకుండా గ్రహించాల్సి ఉంటుంది. అయితే పన్నును మీరు అమ్మిన షేర్లను ఎంత కాలం పాటు హోల్డ్ చేశారనే ప్రాతిపదికన లెక్కించడం జరుగుతుంది. షేర్లను 12 నెలల కంటే తక్కువ కాలంలో కొనుగోలు చేసి అమ్మితే సదరు లాభాలపై షార్ట్ టర్మ్ కేపిటల్ గెయిన్స్, అలాగే 12 నెలల కాలం తర్వాత విక్రయిస్తే దానిపై లాంట్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విధించబడుతుంది. మీరు ట్రేడింగ్ పోర్ట్‌ఫోలియోలో షేర్లను కలిగి ఉన్నట్లయితే, వాటి విక్రయం, కొనుగోలు కారణంగా వచ్చే ఆదాయం లేదా నష్టాన్ని వ్యాపార ఆదాయంగా పరిగణిస్తారు. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్‌లలో ట్రేడింగ్ వల్ల వచ్చే ఆదాయాన్ని నాన్ స్పెక్యులేటివ్ వ్యాపార ఆదాయంగా పరిగణించబడుతుంది. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం షార్ట్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ కింద 15శాతం, లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ కింద 10శాతం సంపాదించిన లాభాలపై పన్ను వసూలు చేయడం జరుగుతుంది. అలాగే ఐపిఒల నుంచి సంపాదించిన ఆదాయాన్ని కూడా ఇదే ప్రాతిపదికన లెక్కిస్తారు. కానీ ఇందులో హోల్డింగ్ పిరియడ్ షేర్లను అలాట్‌చేసిన రోజు నుంచి లెక్కించడం జరుగుతుంది.



## హెచ్‌ఎస్‌బిసి మెసేజ్‌లు బ్లాక్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌ఎస్‌బిసి తన ఉద్యోగులు ఆఫీస్ మొబైల్ ఫోన్ల నుంచి మెసేజ్‌లు పంపే వీలు లేకుండా కట్టడి చేస్తోంది. అనధికారిక కమ్యూనికేషన్ పద్ధతులను ఉపయోగించడంపై రెగ్యులేటరీ సంస్థలు ఇటీవల చర్యలు చేపట్టిన నేపథ్యంలో హెచ్‌ఎస్‌బిసి తమ సిబ్బందిని ఆఫీస్ ఫోన్‌లలో సందేశాలు పంపకుండా బ్లాక్ చేస్తోంది. కంపెనీ ఉద్యోగులకు జారీ చేసిన ఫోన్‌లలో మెసేజ్ ఫంక్షన్‌ను డిసేబుల్ చేసే ప్రక్రియలో ఉందన్న విషయం తెలిసిన కొందరు వ్యక్తుల ద్వారా తెలిసింది. అంటే బ్యాంకు సిబ్బంది తమ ఆఫీస్ ఫోన్ల నుంచి సందేశాలు పంపలేరు. స్వీకరించలేరు. కాగా హెచ్‌ఎస్‌బిసి ఇప్పటికే సిబ్బంది వర్క్ ఫోన్‌లలో వాట్సాప్ ఉపయోగించకుండా బ్లాక్ చేసింది. అయితే కీలకమైన బాధ్యతల్లో ఉన్న కొంతమంది ఉద్యోగులకు మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చినట్లు తెలిసింది. వారు తమ వర్క్ ఫోన్‌ల నుంచి మెసేజ్‌లు పంపించే అవకాశం ఉంది. ఇక ఉద్యోగుల వ్యక్తిగత ఫోన్లపై ఎలాంటి ఆంక్షలూ లేవు. రెగ్యులేటరీ నిబంధలకు అనుగుణంగా ఆమోదించిన కమ్యూనికేషన్ పద్ధతులను అవలంభిస్తున్నట్లు హెచ్‌ఎస్‌బిసి బ్యాంకు ప్రతినిధి చెప్పారు.

# వాణిజ్యం

## పవర్, ఐటి రంగాల్లో విదేశీ నిధుల ఉపసంహారణ

**ముంబై, అక్టోబరు 22:** ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లో ఉన్నటువంటి అనిశ్చితి పరిస్థితుల కారణంగా భారత మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు ఎక్కువగా తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అక్టోబరు నెలలో పవర్, బిల్డింగ్ మెటీరియల్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) రంగానికి చెందిన స్టాక్స్‌లలో విదేశీ పెట్టుబడిదారులు ఎక్కువగా అమ్మకాలు జరిపారని ఒక నివేదిక పేర్కొంది. ముఖ్యంగా విద్యుత్ రంగం నుంచి రూ.2,069 కోట్లు, మౌలిక సదుపాయాలు, ఐటి రంగాల నుంచి రూ.1500 కోట్లు చొప్పున, ఆయిల్ అండ్ గ్యాస్ నుంచి రూ.1438 కోట్ల నిధులను వెనక్కి తీసుకున్నట్లు డేటా చూపించింది. పెరుగుతున్న అమెరికా బాండ్ ఈల్డ్స్‌ల వల్ల అక్టోబరు నెల ప్రారంభంలో దాదాపు 10వేల కోట్ల రూపాయల షేర్ల విక్రయాలు జరిగాయని నివేదిక పేర్కొంది. అదే సమయంలో టెలికాం, మౌలిక రంగ షేర్లలో నికర పెట్టుబడులు సానుకూలంగా ఉండడం విశేషం.



## ఇన్వెస్టర్లకు లాభాలు తెచ్చిన మల్టీబ్యాగర్ స్టాక్

**ముంబై, అక్టోబరు 22:** దీర్ఘకాలం ఎందుకు పెట్టుబడులను కొనసాగించాలో మల్టీబ్యాగర్ షేర్లను చూస్తే తెలుస్తుంది. వేల రెట్ల రాబడులను అందించి కోటీశ్వరులను చేస్తున్నారు. అయితే ఆదిత్య విజన్ లిమిటెడ్ కంపెనీ షేర్లు కేవలం మూడేళ్ల కాలంలో ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడులను అందించి వారి తలరాతను మార్చేసింది. ఈ కాలంలో మల్టీ-బ్రాండ్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ చైన్ షేర్లు 10వేల శాతం కంటే ఎక్కువ రాబడిని పెట్టుబడిదారులకు అందించింది. మూడేళ్ల కిందట ఆదిత్య విజన్ కంపెనీ షేర్ ధర 11 డిసెంబర్ 2020న రూ.26.60 వద్ద ఉంది. అయితే ప్రస్తుతం స్టాక్ ధర రూ.2,700 స్థాయికి చేరుకుంది. అంటే గడచిన మూడేళ్లలో 10,046 శాతం రాబడిని అందించింది. ఈ లెక్కన ఎవరైనా పెట్టుబడిదారుడు మూడేళ్ల కిందట కంపెనీ షేర్లలో లక్ష రూపాయలు పెట్టుబడిగా పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే వారు కోటీశ్వరులుగా మారి ఉండేవారు. ప్రస్తుతం ఈ షేర్ల విలువ సుమారు కోటీ రూపాయలు దాటింది. ఏప్రిల్ 19, 2023న కంపెనీ షేర్లు రూ.1,426.10గా ఉంది. అలాగే ఆరు నెలల కిందట ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ షేర్లలో పెట్టుబడులు పెట్టినట్లయితే ప్రస్తుతం 90శాతం లాభాన్ని పొందేవారు. అలాగే యేడాది ఇప్పటి వరకు ఆదిత్య విజన్ షేర్లు 76శాతం పెరిగాయి. 1999లో పాట్నాలో స్థాపించబడిన కంపెనీ ప్రస్తుతం జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో 100కిపైగా షోరూమ్‌లను నిర్వహిస్తోంది.



## పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

**ముంబై, అక్టోబరు 22:** భారత విదేశీ నిల్వలు అక్టోబరు 13తో ముగిసిన వారానికి 1.15 బిలియన్ డాలర్లు పెరిగి 585.89 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐపేర్కొంది. అంతకుముందు వారంలో మొత్తంనిల్వలు 2.17బిలియన్ డాలర్లు తగ్గి 584.7 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. అనేక వారాలుగా క్షీణతగా ఉన్న నిల్వలు ఈసారి పెరగడం విశేషం. ఇంతకుముందు అక్టోబరు 2021లో విదేశీ నిల్వలు ఆల్-టైమ్ గరిష్టానికి 645 బిలియన్లకు చేరుకుంది. ఆతర్వాత ప్రపంచదేశాల్లో ఆర్థిక అస్థిరత, సవాళ్లు, ఒత్తిళ్లు, సంక్షోభం కారణంగా నిల్వలుతగ్గాయి. అలాగే అక్టోబరు 13తో ముగిసిన వారానికి, విదేశీకరెన్సీ ఆస్తులు 178 మిలియన్‌డాలర్లు తగ్గి 519.351 బిలియన్‌డాలర్లకు చేరుకున్నాయి. సమీక్షవారంలో బంగారం నిల్వలు 1.268 బిలియన్ డాలర్లు పెరిగి 43.575 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. అపెక్స్‌బ్యాంకు డేటా ప్రకారం, రిపోర్టింగ్‌వారంలో ఐఎంఎఫ్‌లో భారతదేశ రిజర్వ్‌స్థానం 8మిలియన్ డాలర్లు తగ్గి 4.975బిలియన్ డాలర్లకుచేరుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.